
మాగుంట సుబ్బరామ రెడ్డి

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 253 • పేజీలు : 8 • బుధవారం 5 జూన్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati




- ఎపిలో వార్ వన్‌సైడ్
- 164 పైచిలుకు స్థానాల్లో కూటమి భారీ విజయం
- టిడిపి 135 స్థానాల్లో గెలుపు
- జనసేన 21 స్థానాల్లో పోటీ చేయగా 21 స్థానాల్లో గెలుపు
- 11 స్థానాలకే పరిమితం అయిన వైసిపి
- 21 ఎంపి స్థానాల్లో కూటమి విజయం
- జగన్ మినహా మంత్రులంతా ఇంటిబాట
- రాయలసీమలోనూ టిడిపిదే హవా

"ఏపీలో టిడిపి కూటమి సునామీలో కొట్టుకుపోయిన వైసిపి ..ఎగ్జిట్ పోల్స్‌ను మించి ఫలితాలు వచ్చాయి..పలు జిల్లాల్లో కూటమి క్లీన్‌స్వీప్...లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లోనూ అదే జోరు..ఏపీలో ట్రెండ్ సృష్టించిన టిడిపి అధినేత చంద్రబాబు"

7లో



# కూటమి క్లీన్‌స్వీప్

## ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి..



- అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలకు మంచే చేశా
- రైతన్నలకు, విద్యార్థులకు ఎంతో మేలు చేశా
- అయినా వారి ప్రేమను రాగాలు ఏమయ్యాయో..
- ఫలితాలపై ఆవేదన వ్యక్తం చేసిన జగన్

7లో

## పవన్‌తో చంద్రబాబు భేటీ..



- ప్రభుత్వ ఏర్పాటుపై చర్చ..

అమరావతి, జూన్ 4 (ఆంధ్రపత్రిక): ఎన్నికల ఫలితాల్లో విస్పష్టమైన మెజారిటీ రావడంతో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు మిగతా 7లో

## మూడోసారి అధికారం బిజెపిదే

- సీట్లు తగ్గినా..అధిక్యం దిశలో ఎన్డీయే
- 300 మార్క్ సీట్లలో ఆధిక్యం..
- 230 నుంచి 240 దూసుకుపోతున్న ఇండియా కూటమి..



7లో




ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ప్రజాతీర్పు

2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఊహాతీతంగా వచ్చాయి. అసెంబ్లీ,పార్లమెంట్ రెండింటిలోనూ అదే తీరు కనిపించింది.వైసీపీకి అత్యంత అల్పమైన స్థానాలు రావడం మరీ ఆశ్చర్యకరం! అట్లే టీడీపీ,జనసేన,బిజెపి కూటమికి ఇంతటి మెజారిటీ రావడం అంతే ఆశ్చర్యం! ఢిల్లీలో అధికారపీఠంపై ఎవరు కూర్చుంటారో ఇంకా స్పష్టత రాలేదు కానీ,ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ఎవరు ఏర్పాటుచేయబోతున్నారనేది విస్పష్టంగా తెలిసిపోయింది.అదే సమయంలో దేశ ప్రధాని ఎంపికలో చంద్రబాబు స్థానం కీలకంగా మారింది.ఏపీలో టీడీపీ - బిజెపి కూటమి జతకట్టడం నుంచి ఆ అనూహ్య, అఖండ విజయం వరకూ సాగిన రాజకీయ క్రీడలో మాత్రం పవన్ కల్యాణ్ పాత్ర విశేషమైంది.క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే ఆయన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' గా నిలిచారు.గేమ్ చేంజర్ గా మారారు. మొత్తంగా చూస్తే చంద్రబాబు,పవన్ కల్యాణ్ అనుకున్నట్లుగా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి కుర్చీ నుంచి దించడంలో ఘనవిజయం సాధించారు.పవన్ - బాబు - పురందేశ్వరి కలిసి గెలిచారు, వైసీపీని ఓడించారు. ఇక ఓటమి తప్పదని తెలుసుకున్న తర్వాత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మీడియా ముఖంగా తన ప్రతిస్పందనను వినిపించారు. పెల్లుబుకడానికి సిద్ధంగా వున్న దుఃఖాన్ని బలవంతంగా అణచుకుంటూ,ఆవేదన నిండిన గుండెతో,గాద్గద స్వరంతో నాలుగుమాటలు చెప్పి వెనుదిరిగారు. అన్ని మంచి పనులు చేసినా ఇంత ఘోరంగా ప్రజలు తనను ఓడించడం పట్ల ఖిన్నుడయ్యారు.సమీప భవిష్యత్తులోనే తీవ్రమైన కక్ష సాధింపు చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తనకు తెలుసు. తనను తాను సమాయిత్తపరుచుకుంటూ, ఎటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినా? తాను సిద్ధం.. అంటూ బదులిచ్చారు. సీట్ల సంఖ్య ఘోరంగా పడిపోయినా దాదాపు 40 శాతం ఓటుబ్యాంక్ ను సాధించుకున్నందుకు తృప్తిగా ఉన్నారు.గత చేదు అనుభవాల నుంచి తాను రాటుతేలానని, పార్టీని మళ్ళీ పైకి లేపగలననే ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు. రేపటి నుంచి మొదలయ్యే ఈ ఆట 2029 లోపు ఎన్ని రకాల మలుపులు తీసుకుంటుందో చూడాలి.సంక్షేమ పథకాలు ఎందుకు ప్రభావం చూపించలేకపోయాయో అన్నది ప్రతి ప్రభుత్వానికీ, ప్రతి పార్టీకి ఒక పాఠమే. అభివృద్ధి అనే మాటకు ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క నిర్వచనం చెబుతున్నా ప్రజల దృష్టిలో వున్న నిర్వచనమే శిరోధార్యం. జగన్ పై, వైసీపీ పై కక్ష సాధింపు చర్యలు ఏమీ ఉండవు,నాకు జగన్ పట్ల వ్యక్తిగతంగా ఎటువంటి శత్రుత్వం లేదని పవన్ కల్యాణ్ అన్న మాటలు వినడానికి బాగున్నాయి కానీ, రేపు ఇవ్వేమీ జరగవని ఎవరు హామీ ఇవ్వగలరు? తలలుపండిన పాత్రికేయులు, విశ్లేషకులు, సర్వే సంస్థల అంచనాలకు మించి వచ్చిన ఏపీ ఫలితాలు అందరికీ కొత్త పాఠాలు నేర్పుతున్నాయి.వైసీపీ పాలనపై తీవ్ర వ్యతిరేకత ప్రజల్లో పెరిగివుండవచ్చునేమో కానీ, చంద్రబాబుపై అంతే స్థాయి అభిమానం,విశ్వాసం వెల్లువెత్తాయని చెప్పలేమని కొందరు పాత్రికేయ పండితుల ఉవాచ. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి మూడు పార్టీలకు ఓటింగ్ శాతం కూడా బాగా పెరిగింది. ముఖ్యంగా జనసేన, బిజెపికి ఈ దిశగా లాభం జరిగింది. సీట్ల సంఖ్యలో జనసేన కంటే కూడా వెనుకబడి పోవడం వైసీపీకి అతిపెద్ద విషాదం. లోక్ సభ సీట్లు కాస్త మెరుగ్గా వచ్చివున్నా ఢిల్లీలో కొంత ప్రాముఖ్యతను దక్కించుకొనే స్థితిలో ఉండేది.ఇక్కడ కూడా వైసీపీ దారుణంగా చతికిలబడిపోయింది. ఇప్పటి వరకూ అందిన సమాచారం మేరకు వైసీపీ నుంచి కేవలం 10మంది మాత్రమే ఎమ్మెల్యేలుగా గెలిచారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, వీళ్ళల్లో ఎంతమంది పార్టీని వీడి వెళ్లిపోతారో తెలియదు. గెలిచిన సంఖ్య ప్రకారం చూస్తే వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. గొంతులేనివారికి గొంతుగా నిలుస్తూ తన పోరాటం కొనసాగిస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీని బాయ్ కాట్ చేయకుండా రాబోయే ఐదేళు తన గళాన్ని విప్పడమే వివేకం. గతంలో చంద్రబాబు,జగన్ ఇద్దరూ చివర్లో చాలా నెలలు అసెంబ్లీలో అడుగుపెట్టలేదు. అధికారంతోనే అడుగుపెడతామని ఇద్దరూ ప్రతిమపూనారు. అట్లే విజయం సాధించారు. కానీ, ఈసారి అలా కాదు జగన్ మోహన్ రెడ్డి పార్టీకి చాలా తక్కువ సీట్లు వచ్చాయి. పోయినసారి చంద్రబాబుకు 23 వస్తే, ఈసారి జగన్ కు 10సీట్లే దక్కాయి. ఎంతమంది తన పార్టీని వీడి వెళ్లిపోయినా, చివరకు తాను ఒంటరిగానే మిగిలినా, అసెంబ్లీకి వెన్నుచూపకుండా జగన్ ముందుకు సాగుతారా? లేదా అన్నది కూడా ముఖ్యం. ఈ ఫలితాల సరళిని చూస్తుంటే? తమిళనాడు సంస్కృతి ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో కూడా ప్రవేశించిందా అనిపిస్తోంది.అంతకు ముందు ఎన్నికల్లో చంద్రబాబును ఎంచుకున్నారు. నిన్నటి ఎన్నికల్లో జగన్ ను కూర్చోపెట్టారు.నేటి ఎన్నికల్లో జగన్ ను దింపి మళ్ళీ చంద్రబాబును కూర్చోబెట్టారు.ఒకసారి ఒక పార్టీని , ఇంకొకసారి ఇంకొక పార్టీని దించే సంస్కృతి తమిళనాడులో ప్రసిద్ధం. జగన్ పై చంద్రబాబు కంటే ప్రజలే ఎక్కువ కక్ష పెట్టుకున్నారా అన్నట్లుగా వైసిపీ ఓటమి చెబుతోంది.అధికారం పీఠం నుంచి దిగిపోయిన వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈ ఫలితాలు గొప్ప గుణపాఠం.ఓటమి నుంచే కాదు గెలుపు నుంచి కూడా పాఠాలు నేర్చుకోవాలన్నది జగన్ కు మరో పాఠం.ఈ పాఠం రేపు చంద్రబాబుకు కూడా వర్తించక మానదు. కక్షల జోలికి వెళ్లకుండా పాలనపై దృష్టి సారిస్తూ, అభివృద్ధి చూపి, నిరుద్యోగ సమస్యలు తీర్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగాలని కోరుకుందాం. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సినవన్నీ రప్పించుకోవాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబుకు ఆప్తుడు కాబట్టి, విభజన సమస్యలకు ముగింపు పలుకుతూ, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య స్నేహం వెల్లివిరిసేలా చూడాలి. ప్రజలనాడి పట్టుకోవడం ఎవరి వల్లా కాదని ఈ ఫలితాలు మరోమారు చెప్పాయి.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని నాయకులు తెలుసుకోవాలి.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యా వరణ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్య రాజ్యసమితి సమావేశం అయింది. పర్యావరణ పరిరక్షణ సదస్సులో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారు. 1973 లో మొదటి సారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5 తేదిన వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు.పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి పర్యావరణ పరిరక్షణకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది.అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అమితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్దే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది.సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయి



నా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తు న్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహి ంచింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరి రక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృ త్వం లో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్య మించారు.భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయు కాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలు గు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. పరిశ్ర మల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణు రియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది.భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తంగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి..తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఎదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

**రామ కిష్టయ్య సంగనభట్ల**

# సంపన్నుడిగా జన్మించి సామాన్యుడైన
# రావి నారాయణరెడ్డి

పుట్టింది, పెరిగింది భూస్వామి కుటుంబంలో. ఊహ తెలిసినప్పటి నుండి భూస్వామ్య వ్యవస్థ పట్ల వుముక్తత పెంచుకున్నారు. గాంధీజీ ఆశయాల పట్ల ఆకర్షితులయ్యారు, హైదరాబాదు వాసిగా గుర్తింపు పొంది కాకినాడకు వచ్చి సత్యాగ్రహం జరిపించి అరెస్టయ్యారు. జైలు జీవితం గడిపారు. కమ్యూనిస్టు పార్టీలో కీలక వ్యక్తిగా చలామణి అయ్యారు. రెండు పర్యాయాలు యం.పి.గా గెలుపొందారు రావి నారాయణరెడ్డి.రావి నారాయణరెడ్డి 1908 జూన్ 5న జన్మించారు. నల్గొండ జిల్లాలోని బొల్లేపల్లి వీరి జన్మస్థలం. వీరిది సంపన్న కుటుంబం. చదువు సంధ్యల విషయంలోనూ, ఆటపాటల విషయంలోనూ నారాయణరెడ్డి ముందుండేవారు. ప్రాథమిక విద్య బొల్లేపల్లిలో పూర్తి చేసి, ప్రాథమికోన్నత విద్య నల్గొండలో కొనసాగించారు. అనంతరం ఉన్నత విద్యనభ్యసించటానికి హైదరాబాదులోని నిజాం కళాశాలలో చేరారు. ఊహ తెలిసినప్పటి నుంచి రాజకీయాల పట్ల అవగాహన పెంచుకున్నారు. నిజాం కళాశాలలో చేరాక, ఆ వాసనలు కనిపించకపోవటంతో కొంచెం నిరుత్సాహ పడ్డారు. అయితే అదే సమయంలో ఆటలపై దృష్టి సారించారు. అంతర కళాశాలల ఆటల పోటీల్లో ఛాంపియన్ గా నిలిచారు. మంచి ఫుట్ బాల్ క్రీడాకారుడనిపించుకున్నారు. ఒలింపిక్స్ పోటీలకు కూడా వెళ్ళారు. అక్కడ చదివే రోజుల్లోనే గాంధీజీ పట్ల మక్కువ పెంచుకున్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల్ని పురికొల్పిన నాయకుడు గాంధీజీ అని చెబుతుండేవారు. కాలేజీ విద్యార్థిగా కొనసాగుతున్న కాలంలోనే నిజాం నవాబులు చేసే బలవంతపు వసూళ్లను వ్యతిరేకించారు. 1927-1928 మధ్య కాలంలో అందుకోసం పెద్ద ఉద్యమమే నడిపారు. 1930లో వారి రాజకీయ జీవితం మొదలైంది. ఆనాటి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని కాంగ్రెసు పార్టీకి దగ్గరయ్యారు. ఆయన ఆలోచనలకు రెండు లక్ష్యాలుండేవి. హైదరాబాదును నిజాం దుష్ట పాలకుల నుంచి విముక్తి చేయటం ప్రథమ లక్ష్యం. న్యాయం, సమానత్వంల కోసం పోరాటం జరపటం రెండవ లక్ష్యం. మొదటి లక్ష్యం నారాయణరెడ్డిని సాయుధ పోరాటానికి నాయకుణ్ణి చేస్తే, రెండవ లక్ష్యం కమ్యూనిస్టు నేతగా స్థిరత్వం కల్పించింది.1930లో జోగిపేటలో జరిగిన ఆంధ్ర మహాసభకు వాలంటీరుగా హాజరయ్యారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవటంతో పాటు ప్రజలకు వివరించటం, విశదీకరించటం ఆంధ్ర మహాసభల లక్ష్యాలని గ్రహించారు. దేవరకొండలో జరిగిన మహాసభకు యువతరాన్ని కదిలించారు. అనుచరులతో కలిసి సుమారు 74 కిలోమీటర్లు కాలినడకన వెళ్ళారు. ఆంధ్ర మహాసభలో అప్పటికే అతివాద, మితవాద వర్గాలుండేవి. వారి అభిప్రాయాలతో సంతృప్తి చెందకుండా స్వయంశక్తితో సంఘం అభివృద్ధి కోసం పని



చేయటం సమంజసమని భావించేవారు. ఆ అతివాద, మితవాద వర్గాలకు దూరంగా ఉండలేనని కొద్దిరోజులకే గ్రహించారు. క్రమక్రమంగా అతివాద వర్గానికి దగ్గరయ్యారు. నల్గొండ జిల్లా చిలుకూరులో జరిగిన మహాసభకు నారాయణరెడ్డి అధ్యక్షులయ్యారు. 11వ, 12వ మహాసభలకు కూడా వారే సారధిగా కొనసాగారు. ఆంధ్ర మహాసభ కార్యక్రమాల్లో తరచుగా పాల్గొంటూనే 1931లో 'హరిజన సేవా సంఘం' స్థాపించారు. 1931 నుంచి 1938 వరకు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పదవిని సమర్థవంతంగా నిర్వహించారు. అప్పటికే రైతులు, రైతు కూలీల కష్టాలు, కడగండ్లతో పాటు వెట్టిచాకిరీ, ఆర్థిక మాంద్యం పట్ల అవగాహన పెంచుకోవటంతో పాటు రాజకీయాలను కూడా ఆకళింపు చేసుకుంటుండేవారు. 1934లో హైదరాబాదులో గాంధీజీని కలిశారు. వారితో కలిసి హరిజన సేవా సంఘానికి నిధులు వసూలు చేశారు. ఆ కాలంలోనే దళిత జనోద్ధరణకు, వారిక విద్యావకాశాలు కల్పించటానికి 100 పాఠశాలలు ప్రారంభించటంతో పాటు రెండు వసతి గృహాలు కూడా నిర్మించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఉద్యమించటానికి నారాయణరెడ్డి కారకులనే గుర్తింపు పొందారు. దేశమన్నా, కాంగ్రెసు పార్టీ అన్నా నారాయణరెడ్డికి అపార గౌరవం అనటానికి ఒక్క సంఘటన చాలు. శాసనోల్లంఘన సమయంలో హైదరాబాదులో దాని ప్రభావం ఇసుమంత కూడా కనిపించలేదు. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోవటం అతనికి ఇష్టం లేదు. ఆంధ్ర ప్రాంతంలో శాసనోల్లంఘనోద్యమం ఉధృతంగా సాగుతోంది. తన అనుయాయులను వెంటబెట్టుకొని కాకినాడకు వచ్చి శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని అరెస్టయి జైలు శిక్ష కూడా అనుభవించారు. ప్రారంభంలో కాంగ్రెసుకు అనుకూలంగా వ్యవహరించిన నారాయణరెడ్డి క్రమంగా కమ్యూనిస్టు పార్టీ వైపు నడిచారు. 1939లో కమ్యూనిస్టు పార్టీలో చేరటంతో పాటు హైదరాబాదు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకులయ్యారు. అది మొదలు అనుచరగణంతో కలిసి గ్రామాల్లో పర్యటిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆశయాలు, విధి విధానాలు ప్రజలకు వివరించుతూ పార్టీని బలోపేతం చేయటానికి అహర్నిశలూ శ్రమించారు. 1946లో నిజాం ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించింది. గత్యంతరం లేని స్థితిలో అజ్ఞాతంలోకి వెళ్ళారు. అజ్ఞాతంలో కొనసాగుతూనే సాయుధ పోరాటం జరిపారు. బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, డా%××% రాజా బహదూర్ గౌర్ లాంటి వారు నారాయణరెడ్డికి తోడుగా నిలిచారు. 1939లోనే ప్రారంభమైన సాయుధ పోరాటం 1951 వరకూ నిజాం ప్రభుత్వాన్ని గడగడలాడించింది. దేశాన్ని కుదిపేసింది. కష్టజీవులకు ఆశాజ్యోతిగా నిలిచింది. ఈ సాయుధ పోరాటం వల్ల వేలాది గ్రామాలకు విముక్తి లభించింది. సుమారు 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచటానికి అవకాశం కల్పించింది. అలాంటి సాయుధ పోరాటానికి మూల స్థంభం నారాయణరెడ్డి. 1947లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా హైదరాబాదు మాత్రం నిజాం పాలకుల బంధనంలోనే ఉండిపోయింది. సాయుధ పోరాటంతో నిజాం పాలకులను అంతం చేయటం ప్రధానోద్దేశంగా ముందుకు సాగారు. ఎట్టకేలకు వారి ఆశయం నెరవేరింది. హైదరాబాదు స్వతంత్రమైంది. 1952లో మొదటి సార్వత్రిక ఎన్నికలు నిర్వహించబడ్డాయి. నల్గొండ పార్లమెంటు స్థానం నుంచి పి.డి.ఎఫ్. అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెసు అభ్యర్థి వల్లూరు బసవరాజును ఓడించారు. 1952లో నల్గొండ ద్విసభ్య నియోజకవర్గం, రెండవ పి.డి.ఎఫ్. అభ్యర్థిగా బరిలో నిలిచిన సుంకం అబ్బాలు (ఎస్.సి.) కూడా విజయం సాధించారు. వీరి విజయం వెనుక నారాయణరెడ్డి ప్రభావం బలీయంగా ఉందనటం అతిశయోక్తి కాదు. 1957 నాటికి శాసనసభ వైపు దృష్టి సారించారు. నల్గొండ జిల్లా, భువనగిరి నియోజకవర్గం నుంచి పి.డి.ఎఫ్. అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెసు అభ్యర్థి ఎ.ఆర్. రెడ్డిని ఓడించారు. 1962 నాటికి మళ్ళీ పార్లమెంటు వైపు దృష్టి మరల్చి, నల్గొండ పార్లమెంటు స్థానం నుంచి పి.డి.ఎఫ్. అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెసు అభ్యర్థి కంచనపల్లి పెద్ద వెంకట రామారావును ఓడించారు. జీవితాంతం ప్రజా సమస్యలపై పోరాటం జరిపిన సంపన్న కుటుంబీకులు రావి నారాయణరెడ్డి 1991 సెప్టెంబరు 7న మరణించారు.

**దాసరి ఆళ్వారస్వామి**

# శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం

శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం (4 జూన్ 1946 - 25 సెప్టెంబర్ 2020),ఎస్పిబిగా సంక్షిప్తీకరించబడింది , ఒక భారతీయ నేపథ్య గాయకుడు , టెలివిజన్ వ్యాఖ్యాత, నటుడు, సంగీత స్వరకర్త, డబ్బింగ్ కళా కారుడు మరియు చలనచిత్ర నిర్మాత.అతను ఎప్పటికప్పుడు గొప్ప భారతీయ గాయకులలో ఒకరిగా విస్తృతంగా పరిగణించబడ్డాడు. అతను ప్రధానంగా తెలుగు , తమిళం , కన్నడ , మలయాళం , మరియు హిందీ చిత్రాలలో పనిచేశాడు మరియు మొత్తం 16 భాషలలో పాడాడు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గూరా? ఆడియో లాంచ్‌లో బాలసుబ్రహ్మణ్యం గూరా? ఆడియో లాంచ్‌లో బాలసుబ్రహ్మణ్యం నేపథ్య సమాచారం పుట్టిన పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం ఇలా కూడా అనవచ్చు గాన గంధర్వ, పాడు నీల పుట్టింది.4 జూన్ 1946 నెల్లూరు , మద్రాసు ప్రెసిడెన్సీ , బ్రిటిష్ ఇండియా (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ , భారతదేశం ) మరణించారు.25 సెప్టెంబర్ 2020 (వయస్సు 74) చెన్నై , తమిళనాడు , భారతదేశం శైలులు ప్లేబ్యాక్ వృత్తి(లు) గాయకుడునటుడుసంగీత దర్శకుడువాయిస్ యాక్టర్నిర్మాత సంవత్సరాలు చురుకుగా 1966-2020 సన్మానాలు పద్మవిభూషణ్ (2021) (మరణానంతరం) పద్మ భూషణ్ (2011) పద్మశ్రీ (2001) బాలసుబ్రహ్మణ్యం 15 డిసెంబర్ 1966న తన గురువు ఎస్పీ కోదండపాణి సంగీతం అందించిన శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న అనే తెలుగు సినిమాతో నేపథ్య గాయకుడిగా అరంగేట్రం చేశారు .అతను తెలుగు, తమిళం, కన్నడ మరియు హిందీ అనే నాలుగు విభిన్న భాషలలో తన



రచ నలకు ఉత్తమ పురుష నేపథ్య గాయకునిగా ఆరు జాతీయ చలనచిత్ర అవార్డులను గెలుచుకున్నాడు బీ 25 తెలుగు సిని మాలో ఆయన చేసిన కృషికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నంది అవా ర్డులు బీ మరియు కర్ణాటక మరియు తమిళనాడు ప్రభుత్వాల నుండి అనేక ఇతర రాష్ట్ర అవార్డులు . అదనంగా, అతను ఆరు ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ మరియు ఫిల్మ్‌ఫేర్ అవార్డును గెలు చుకున్నాడు .కొన్ని మూలాధారాల ప్రకారం, అతను 16 భాష ల్లో 50,000 పాటలతో అత్యధిక సంఖ్యలో పాటలను రికార్డ్ చేసిన గాయకుడుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించాడు.8 ఫిబ్ర వరి 1981న, అతను కన్నడలో ఉదయం 9 నుండి రాత్రి 9 గంటల వరకు 27 పాటలను రికార్డ్ చేశాడు. అదనంగా, అత ను ఒక రోజులో తమిళంలో 19 పాటలు, హిందీలో 16 పాట లు రికార్డ్ చేసాడు, దీనిని రికార్డ్ అని కూడా పిలుస్తారు. 2012లో బాలసుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎన్టీఆర్ జాతీయ అవార్డును అందుకున్నారు . 2015లో, అతను కేరళ ప్రభుత్వం నుండి హరివరాసనం అవార్డును అం దుకున్నాడు .2016లో, అతను 47వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో సత్కరించబడ్డాడు .అతను భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ (2001), పద్మ భూషణ్ (2011), మరియు పద్మ విభూషణ్ ( మరణానంతరం ) (2021) గ్రహీత . 25 సెప్టెం బరు 2020న, కోవిడ్-19 కారణంగా ఏర్పడిన సమస్యల కో సం ఒక నెలకు పైగా ఆసుపత్రిలో ఉన్న తర్వాత అతను చెన్నైలో మరణించాడు.

**సేనాధిపత్యం రమేష్**

# సుజనా చౌదరి ఆధ్వర్యంలో పశ్చిమ సమగ్రాభివృద్ధి

## బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు



విజయవాడ పశ్చిమ, జూన్ 4, (ఆంధ్రపత్రిక) : పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే యలమంచిలి సుజనాచౌదరి నాయకత్వంలో పశ్చిమ నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి సాధిస్తుందని బిజెపి సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొత్తపేటలోని పోతిన కార్యాలయం వద్ద ఎన్డీయే కూటమి విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విజయో త్సవ సూచకంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేసారు. ఈ సందర్భంగా పోతిన వెంకటేశ్వరరావు మాట్లాడుతు సుజనాచౌదరి భారీమెజార్టీతో విజయం సాధించడం పట్ల ప్రజలు ఎంతో ఆనందంగా వున్నారని అన్నారు.

కొండప్రాంత ప్రజల సమస్యల పరిష్కారంతో పాటుగా పశ్చిమ నియోజకవర్గాన్ని అన్నివిధాలా సుజనాచౌదరి అభివృద్ధిచేయగలరన్న నమ్మకంతోనే ఈ నియోజకవర్గ ప్రజలు ఆయన్ను గెలిపించుకున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొని ఇబ్బందులు పడుతువచ్చారని, దానికి నిదర్శనమే ఈ ఫలితాలని కొనియాడారు.

సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గాని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పీయూష్ దేశాయ్, పోతిన బేసికంటేశ్వరుడు, పోతిన అచ్యుతరావు, దొడ్ల రాజా, పోతిన అవినాష్, నాళం సుబ్బారావు, జనసేన నాయకులు ఆలమూరి చందు, శ్రీకాకులపు అనిల్, పిళ్ళా శ్రీకాంత్, బాకీ ప్రసన్న, టిడిపి నాయకులు రాయన రాజేశ్వరరావు, పోతిన అశోక్, తమ్మిన బుల్లెయ్య, పోతిన కనకారావు, మాబు, రసూల్, ఈది కిషోర్, చంటి పాల్గొన్నారు.

# అహంకారాన్ని అరాచకాన్ని తిరస్కరించిన ఆంధ్ర ఓటర్లు

### - జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**గుంటూరు,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** గత ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ వైకాపా పాలన అహంకారపూరితంగా అరాచకంగా, అవినీతిమయంగా, అభివృద్ధికి ఆస్కారం లేకుండా చేసిన వైకాపా ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు తిరస్కరించారని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భావ వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వకుండా,13.5 లక్షల కోట్ల అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్ ను అప్పుల ఊబిలో ఉంచటం పై ఆంధ్ర ఓటర్లు ఆగ్రహించారన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాట ఆడటం, పెట్టుబడులను ఆకర్షించకపోవటం, పరిశ్రమలను ప్రోత్సహించకపోవటం, ఇసుక, మట్టి, మైనింగ్, ఎర్రచందనం మాఫియాలను పెంచి పోషించడం, ఉద్యోగ, ఉపాధి కల్పన ను కల్పించకపోవడం, ఆంధ్రప్రదేశ్ లో వ్యవస్థలను ధ్వంసం చేయడం, భూ కబ్జాలు పెరగటం, పంచాయితీలను, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయటం, ప్రత్యర్థుల పై దాడులు, ప్రతీకార్య చర్యలు కొనసాగించడం, మద్యం ధరలు పెంచి కల్తీ మద్యాన్ని అందించటం, కులాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం, అవినీతి పరా కాష్టకు చేరటం,రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు,ప్రజాప్రతినిధులకు అందుబాటులో లేకపోవటం, రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఐదు సంవత్సర కాలంలో సచివాలయానికి కేవలం మంత్రివర్గ సమావేశాలకు మాత్రమే హాజరు కావడం, రోడ్లను అధ్వానంగా ఉంచటం, వివేకానంద రెడ్డి హత్య ,కోడి కత్తి డ్రామాలను ప్రజలు గమనించడం, రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఐదు సంవత్సర కాలంలో ఒక్క ప్రెస్ మీట్ కూడా పెట్టకపోవడం, ప్రజా వేదిక కూల్చివేత తో విధ్వంసాలను రెచ్చగొట్టడం, ఎస్సీ, ఎస్టీ, రైతుల పథకాలను రద్దు చేయటం,ముఖ్యమంత్రి కి ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరి సర్వే రాళ్లపై, పాస్ పుస్తకా లపై ముఖ్యమంత్రి ఫోటోలు ఉంచటం లాంటి పరిస్థితులను గమనించిన ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైకాపా పాలనకు ముగింపు పలికినారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి, ప్రజా సమస్యలు పరిష్కార మవుతాయని నమ్మకంతో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమిని గెలిపిం చారని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు బ్రతికి ఉన్న జగన్ పేరు పెట్టడం, ప్రజల డబ్బు ప్రజలకుకిచ్చి ఉచిత పథకాలతో ఓట్లు కొనుగోలు చేయాలనే దుర్ధను ప్రజలు గమనించారన్నారు. భూమి హక్కు చట్టంపై ప్రజలు ఆగ్రహించారన్నారు. వైకాపా అభ్యర్థులను ఉద్యోగులను మార్చినట్లు వివిధ నియోజకవర్గాలకు బదిలీ చేయడం నష్టం కలిగిందన్నారు .వైకాపా పార్టీకి నిర్మాణం లేదని, కమిటీలు, సభ్యత్వం, సమీక్షలు లేవని, ఆధునిక రాజుగా వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవర్తించడాన్ని ప్రజలు గమనించారన్నారు. భవిష్యత్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని వివరించారు. విద్యుత్ ధరలను గణనీయంగా పెంచి షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లాంటి బినామీలకు వేలాది కోట్లు లబ్ధి చేకూర్చడాన్ని ప్రజలు అసహించుకున్నారన్నారు.

# ఈ విజయం ప్రజా విజయం...

# ప్రజలకే ఈ విజయం అంకితం...

### భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థిగా గెలుపొందిన కొల్లు రవీంద్ర స్పందన




**మచిలీపట్నం ,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** ఈ విజయం ప్రజా విజయమని ఇంతటి భారీ విజయాన్ని అందించిన బందరు నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలండిస్తున్నానని, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర మీడియాతో అన్నారు. 50,596 ఓట్ల మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం నిజంగా ప్రజా విజయమేనని అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా తనకు ఇంతటి ఘనవిజయాన్ని అందించిన బందరు నియోజకవర్గ ప్రజానీకానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.సమీప ప్రత్యర్థి పేర్ని కిట్టుపై కొల్లు రవీంద్ర 50,596 ఓట్ల మెజార్టీ సాధించారు.

**కొల్లు రవీంద్ర మీడియా పాయింట్స్ :** తెలుగు బిడ్డ కోరుకున్న విజయం ఇదన్నారు.వైసీపీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్నారు.హిస్టరీ సృష్టించాం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో కూటమి అభ్యర్థులు విజయం సాధించారన్నారు.50వేలకు పైగా మెజార్టీతో తనను గెలిపించిన మచిలీపట్నం ప్రజల రుణం తీర్చుకుంటా అన్నారు.వై నాట్ 175 అన్న జగన్ కు కనీసం 17 సీట్లు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు.విన్నారా.. చూశారా ..ఒక్క ఛాన్స్ అన్న జగన్ కు ఆ ఒక్క ఛాన్స్ కూడా అయిపోయిందన్నారు.పార్టీ పూర్తిగా మూసుకుపోయిందని ఇక అన్ని సర్దుకుని వెళ్లిపోవడమే అన్నారు.నువ్వు ఎక్కడ ఉన్నా తీసుకొచ్చి బొక్కలో పెడతామన్న విషయం గుర్తు పెట్టుకో అన్నారు.వైసీపీలో గొట్టం గాళ్ల గురించి నేను మాట్లాడను అన్నారు.ఆ గొట్టం గాళ్లకు ప్రజలే తీర్పు ఇచ్చారు.. వాళ్ల బొక్కలన్నీ బయటకు తీస్తాం అన్నారు.తన గెలుపు కోసం అహర్నిశలు కార్యకర్తలు కష్టపడ్డారన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా మీడియా సోదరులు తనకు పూర్తి సహకారం అందించి సపోర్ట్ గా నిలిచారన్నారు.నన్ను ఎన్ని రకాలుగా వైసీపీ ప్రభుత్వం వేధించినా నన్ను వెంటాడి కాపాడింది మీడియా, తెలుగుదేశం కార్యకర్తలే..నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను..చంద్రబాబు నాయకత్వంలో మచిలీపట్నంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం..

## నూజివీడులో కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారధి ఘన విజయం



**నూజివీడు,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** నూజివీడు నియోజకవర్గం నుండి ఎన్ డి ఏ కూటమి టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారధి ఘన విజయం సాధించారు. వైసిపి అభ్యర్థి నూజివీడు ప్రస్తుత ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుపై ఆయన 12,221 ఓట్ల మెజారి టీతో గెలుపొందారు. నూజివీడు ఆసెంబ్లీ రిటర్నింగ్ అధికారి భవాని శంకరి నుండి ధ్రువపత్రాన్ని ఆయన అందుకున్నారు. విలేకర్ల సమావేశంలో పార్థసారది మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజాస్వామ్య ఫలితానికి నిదర్శనం, రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ విలువలకు ప్రజలు పట్టం కట్టారన్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి భవిష్యత్తుకు పునాదులు వేస్తారని ఈ ఫలితాలు ద్వారా తెలియజేసారని, ఇటువంటి తీర్పు ఇచ్చిన తెలుగు ప్రజలందరికీ కూడా నా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మీడియా ద్వారా నూజివీడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థసారథి తెలియజేశారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మరియు బిజెపి రాష్ట్ర నాయకత్వం మీద నమ్మకంతో నూజివీడు ప్రజలు నన్ను అఖండ మెజారిటీతో గెలిపించారని, కచ్చితంగా నూజివీడు ప్రజలకు అభివృద్ధి జరిగేలా చేస్తానని పార్థసారధి ఈ సందర్భంగా తెలియజేశారు.

## భారీ మెజారిటీతో విజయం సాధించిన బాలశౌరి

### ఇది ప్రజా విజయం: వల్లభనేని బాలశౌరి




**మచిలీపట్నం జూన్ 4 (ఆంధ్రపత్రిక):** టిడిపి జనసేన బిజెపి కూటమి , బందరు ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి భారీ విజయం సాధించారు. అహంకార, అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్రప్రజలు విసుగెత్తి పోవడం వల్ల టిడిపి జనసేన బిజెపి కూటమికి సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు. బందరు పార్లమెంటు సభ్యునిగా,తనకు ఇంతటి ఘన విజయాన్ని అందించిన పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ అధినాయ కుడు పవన్ కళ్యాణ్ సూచన మేరకు, నిబద్ధతతో ప్రజాసేవ చేస్తానన్నారు. చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారడం తథ్యం అని బాలశౌరి అన్నారు. జనసేన పార్టీ పోటీ చేసిన ప్రతి చోట విజయం సాధించడం ఆనందదాయకంగా ఉందన్నారు. చంద్రబాబుపై, పవన్ పై, మోడీపై ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఇంతటి ఘన విజయం సాధించామన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని, వైసిపి పరిపాలనలో ప్రజలు తీవ్రస్థాయిలో విసుగెత్తిపోవడం వల్ల, కూటమికి భారీ విజయం దక్కిందన్నారు. ఈ విజయాన్ని అందించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో

# ఎన్డీయే కూటమి విజయోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ, జూన్ 4, (ఆంధ్రపత్రిక) :** ఎన్ డి ఏ కూటమి ఘన విజయాన్ని పురస్కరించుకొని 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో మం గళవారం సాయంత్రం చిట్టినగర్ సెంటర్లో విజయోత్సవ సంబ రాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠా యిలు పంపిణీ చేశారు. మహిళలు ఆనందంతో నృత్యం చేశారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయ కులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల సారథ్యంలో ఈ విజయో త్సవ సంబరాలు నిర్వహించామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు గొప్ప నిర్ణయాన్ని తీసుకుని చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రి చేశారని కొనియాడారు. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) , విజయవాడ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే వై సుజనా చౌదరి నాయ కత్వ ంలో విజయవాడ నగరం శరవేగంగా అభివృద్ధి చెంద గలరని అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బొం డా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ లకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం మొత్తం ఎన్డీఏ కూటమి విజయం పట్ల ఎంతో సంతోషంగా ఉందని రమణ చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం 48, 49 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జి గణపా రాము, తెలుగుదేశం నాయకులు మద్దినేని చెంచయ్య, బెవర జోగేష్, ఎస్కే నాగూర్ , ఎస్కే సుభాని , పిల్లా వెంకన్న , బోయళ్ల కృష్ణ ,ఉప్పాడి రాము, పొన్నాడ రాము, పిల్లా సాయి, అడ్డూరి శంకర్, ఎస్కే కాజా, లొల్ల కరుణాకర్ ,చొక్కార అప్పారావు, పిల్లా బంగారయ్య, రాయన రాజా, పేరాబత్తుల వీర కుమార్, టిడిపి మహిళా నాయక రాళ్లు పేరా బత్తుల రాజేశ్వరి , బొంత సీత, దాసరి నాగమణి, వీర్ల రమణమ్మ, లింగం వాణి ,కరక కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో రాష్ట్రాభివృద్ధి ఖాయం

### ఎన్టీఆర్ జిల్లా టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షులు రాజు సోలంకి



**విజయవాడ పశ్చిమ, జూన్ 4, (ఆంధ్రపత్రిక) :** చంద్రబాబు పాలనలో ఇకనుండి రాష్ట్రానికి,రాష్ట్ర ప్రజలకు బంగారు బాటేనని, ఇది రాష్ట్ర చారిత్రాత్మక విజయమని కృష్ణా జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షు లు రాజు సోలంకి ఎన్డీయే కూటమి ఘన విజయం పట్ల ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సైకో పోయాడని సైకిల్ వచ్చిందని ఇవి శుభ దినాలని ఆయన విజేతలకు శుభాకా ంక్షలు తెలిపారు. సైకో పోవాలి సైకిల్ రావాలని తెదేపా నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ప్రజల్లో చైతన్యం రావడానికి తెలుగు దేశం నాయ కులు, కార్యకర్తల కష్టానికీ ఓటర్లు తిరుగులేని తీర్పు ఇచ్చారని ఈ సందర్భంగా రాష్ట్ర ఓటర్లుకి రాజు సోలంకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విజయవాడలో మూడు నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్య ర్థుల విజయం పట్ల అభినందనలు తెలిపారు. విజయ వాడ పార్లమె ంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చిన్నికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## మిథిలానగర్‌లో ఎన్డీయే కూటమి విజయోత్సవం



**విజయవాడ పశ్చిమ, జూన్ 4, (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడం పట్ల 45వ డివిజన్‌లోని మిథిలానగర్‌లో ఎన్డీయే నాయకులు, అభిమానులు విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీచేసారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం, అలాగే రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం వంటి అంశాలు రాష్ట్రానికి మళ్లీ మంచిరోజులు తెచ్చాయని పలువురు నాయకులు కొనియాడారు. ఎన్డీయే కూటమి తరుపున విజయం సాధించినవారికి శుభాకాంక్షలు తెలియచేసారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు యలమంచిలి సుజనాచౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్‌లకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పరిమి మల్లేశ్వరరావు, డాక్టర్ వికె. రత్నమాచారి, సిహెచ్.శ్రీనివాస్,సంఘాల దుర్గారావు,బోణం వెంకటయ్య, సంఘం మురళి,షరాబు సురేష్, పల్లిగల అప్పారావు, చుంచు మాల్యాద్రి,జి.శ్రీనివాస్, ఎ.అప్పారావు,చెరుకూరి రాము, సిహచ్‌వి. గుప్తా, ఎండి.ప్రసాదరావు, అల్లు మధు, లంకా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు



**మైలవరం, జూన్ 4: (ఆంధ్రపత్రిక):** మైలవరం శాఖ గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులచే మంగళవారం కథల పుస్తకాలు చదివించి చెప్పించారు. తదుపరి మైలవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పి ఈ టి ఎం.రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ గురించి వాటిలో మెలకువలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ చైర్ లెమన్ అండ్ టీ స్పూన్ గేమ్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాఠకులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిఎమ్మెల్యే అభ్యర్థిగా

# కొలికపూడి ఘన విజయం



**ఎ.కొండూరు జూన్ 4 (ఆంధ్రపత్రిక) :** తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు మంగళవారం ఇబ్రహీంపట్నం నోవా కళాశాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ పై 22వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి కూడా కొలికపూడికే ఆధిక్యత లభిస్తూ వచ్చింది. తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, తిరువూరు పట్టణంలో కొలికపూడి కే మెజార్టీ ఓట్లు లభించాయి. ప్రజలు జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమాన్ని విస్మరించి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై రాష్ట్రంలో చంద్రబాబుకు, తిరువూరులో కొలికపూడికి పట్టం కట్టారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పరిపాలనలో ప్రజా సంక్షేమ నిస్మరించి ప్రజా కంఠక పాలన సాగించినందుకు నిరసనగా ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి చంద్రబాబుకే ముఖ్యమంత్రిగా పట్టం కట్టారు. 20 సంవత్సరాల తర్వాత తిరువూరు నియోజకవర్గ వైసిపి కోటను బద్దలు కొట్టి పసుపు జెండాను ఎగరవేశారు. 1999 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రతి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓటమిపాలవ్వగా ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో 21 వేల 874 ఓట్ల ఆధిక్యతతో కొలికపూడి శ్రీనివాసరావు విజయం సాధించి రికార్డు సృష్టించారు.

కుల మతాలకు రాజకీయ పార్టీలకతీతంగా ఓటర్లు కొలికపూడికి తమ మద్దతు తెలిపి ఎమ్మెల్యేగా పట్టం కట్టారు. కొలికపూడికి 1 లక్షా 719 లభించగా సమీప వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ కు 78 వేల 845 ఓట్లు లభించాయి.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లాంతాంతియ కుమారికి 1329,నోటా 11 84, బీఎస్ పి అభ్యర్థి లక్కె పోగు వందన కుమార్ కు 624, స్వతంత్ర అభ్యర్థులు వాసం మెహర్ బాబా కు 199, భీమాల అనూష కు 114, కొలిక పోగు వెంకట్రావు కు 90, కొర్లపాటి రవీంద్ర బాబుకు 85, కొర్లపాటి కృష్ణయ్యకు, 47,భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి చిలపరుపు వెంకటేశ్వరరావుకు 99, జనవాహిని పార్టీ అభ్యర్థి బొల్లె పోగు నాగరాజుకు 45, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శీలం రాజు కు 40, ఓట్లు లభించాయి.

ఎమ్మెల్యే అభ్యర్థి గా విజయం సాధించిన కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మహిళసోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు కేటాయించిన చంద్రబాబుకు, నారా లోకేష్ బాబుకు, తన గెలుపుకు సహకరించిన కేసినేని శివనాథ్ చిన్నికు కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ మెజారిటీతో విజయం సాధించిన కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి ,జూన్ 4: (ఆంధ్రపత్రిక):** కృష్ణా జిల్లా పెడన నియోజవర్గం బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్, అంచనాలకు మించి భారీ మెజార్టీని సొంతం చేసుకున్నారు. రౌండ్, రౌండ్ కు తన మెజారిటీని పెంచుకుంటూ పోతూ సమీప ప్రత్యర్థి పై భారీ మెజారిటీతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. నియోజకవర్గ మొత్తం బాణాసంచా కాల్చుతూ మిఠాయిలు పంచుతూ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు.

# మైలవరంలో వసంతదే విజయం



**మైలవరం, జూన్ 4: (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో మైలవరం నియోజకవర్గ అసెంబ్లీ స్థానంలో కూటమికి చెందిన టిడిపి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఘన విజయం సాధించారు. మైలవరం నియోజకవర్గంలో మొత్తం 2,81647 ఓట్లు ఉండగా ఇందులో 2,40,000 ఓట్లు పోలయ్యాయి కూటమికి చెందిన టిడిపి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్కు 1,37,338 ఓట్లు రాగా ఈయనకు సమీప ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్నాల తిరుపతిరావుకు 94509 ఓట్లు పోలయ్యాయి. దీంతో వసంత కృష్ణ ప్రసాద్ 42,829 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. వసంత కృష్ణ ప్రసాద్ విజయం సాధించిన అనంతరం ఆయనకు మైలవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంపత్ కుమార్ ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. కాగా మైలవరం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇంతటి భారీ మెజారిటీ రావటం ఇదే తొలిసారి. గతంలో 1972లో దగ్గుమల్లి మధుసూదన్ రావు పై ఇందిరా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన చనమోలు వెంకట్రావుకు 23025 ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత ప్రస్తుత ఎన్నికలలో వసంత కృష్ణ ప్రసాద్ కు 42,829 ఓట్ల భారీ మెజారిటీ లభించింది. మొదటి నుండి వసంత కృష్ణ ప్రసాద్ అన్నింటా పైచేయగానే నిలుస్తూ వచ్చారు. మొత్తం 22 రౌండ్ల ఓట్ల లెక్కింపులో రెండో రౌండ్ మినహాయించి మిగిలిన అన్ని రౌండ్లలో వసంత కృష్ణ ప్రసాద్ తన భారీ ఆధిక్యతను కొనసాగించారు. కాగా కృష్ణ ప్రసాద్ విజయం పట్ల మైలవరం నియోజకవర్గ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో మైలవరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కృష్ణ ప్రసాద్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. మైలవరం నియోజకవర్గంలోని మైలవరం, రెడ్డిగూడెం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాలు ఉండగా అన్ని మండలాలలో వసంత తన ఆధిక్యతను కనబరిచారు.

# ఏపీలో చరిత్ర సృష్టించిన టిడిపి

**టిడిపి సునామీలో కొట్టుకుపోయిన వైసీపీ..**
**జగన్ ఒక్క ఛాన్స్‌కు చరమగీతం పాడిన ఏపీ ప్రజలు..**
**భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు..**



**విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ రానంత ఓటింగ్ శాతం, సీట్ల సంఖ్యతో కూటమి ప్రభంజనం సృష్టించిందని, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, వైసీపీ 10 సీట్లకు పరిమితమవడానికి కర్త, ఖర్మ, క్రియ అంతా జగన్మోహన్ రెడ్డే అన్నారు. ప్రతిపక్ష హెూదా సైతం కోల్పోయి ఘోర ఓటమి చవి చూసిన జగన్ రాజకీయాలకు స్వస్తి చెబుతారా, ఓడిపోయిన మంత్రులు, ఎమ్మెల్యేలకు ఓదార్పు యాత్ర చేస్తారా!?అని ప్రశ్నించారు. మంత్రి పదవులనేవి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం ప్రకారం ఉంటాయి. టిడిపి సైకిల్ కి పవర్ ఇంజన్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్. పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో 100 శాతం స్ట్రైకింగ్ రేట్ సాధించడమనేది చరిత్ర. సీఎం తన స్థాయిని మరిచిపోయి పవన్ కల్యాణ్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి చవకబారు విమర్శలు చేసి దానికి ఫలితం అనుభవించారు. 2019లో కొన్ని జిల్లాల్లో టిడిపికి ఒక్క సీటు రాలేదని విమర్శించిన వైసీపీకి ఈ ఎన్నికల్లో చక్ర వడ్డీతో సహా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చాం వైసీపీ భూ ఆరోపణలు, స్కాంలపై న్యాయ విచారణ చెయ్యాలా, కమిషన్ వెయ్యాలా అనేది ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు నిర్ణయిస్తారు. పాలనను గాడిలో పెట్టే సామర్థ్యమున్న చంద్రబాబు నాయకత్వంలో సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అందిస్తాం. మేనిఫెస్టోలోని అంశాలన్నీ అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతామన్నారు. జాతీయ సర్వే సంస్థలు కూటమికి మెజారిటీ సీట్లు వస్తాయని చెప్పగా, కొన్ని సర్వే సంస్థలతో వాస్తవ సుదూరమైన లెక్కలు చెప్పించి వైసీపీ మైండ్ గేమ్ ఆడి బొక్క బోర్లా పడింది. ఇంటి దగ్గర్నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లడానికి కూడా జగన్ రోడ్డు కాకుండా హెలికాప్టర్ వాడే వారు. గాలిలో ప్రయాణం చేసినా రోడ్డు మీద షాపులన్నీ మూయించి ఈ అయిదేళ్లు ప్రజలకు నరకం చూపించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాము, భీమిలి టిడిపి ఇంచార్జీ కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

# జగన్‌పై వ్యతిరేకతకు ఇదే నిదర్శనం

**ఏకపక్ష ఫలితాలను సమీక్షించిన గంటా, సీఎం రమేష్**



**విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** కూటమికి ఏకపక్షంగా వచ్చిన ఎన్నికల ఫలితాల గురించి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్‌లు మంగళవారం సమీక్షించారు. జగన్‌పై ఉన్న వ్యతిరేకతలు ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి, జనసేన, బీజేపీ అభ్య ర్థులకు అత్యధిక మెజారిటీలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భీమిలి నియోజకవర్గం నుంచి అనేక మంది నాయకులు, కార్యకర్తలు గంటాను కలిసి అభినందించారు. గంటాను కలిసిన అభినందించారు. వారిలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ పి.వి.మాధవ్, ఏపీటీఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి తదితరులు ఉన్నారు.

## విశాఖ దక్షిణంలో వంశీకృష్ణ విజయ దుందుభి

**64,594 ఓట్ల మెజార్టీతో విజయం కేతనం**
**కేవలం 23 వేల ఓట్లతో చతకలబడ్డ వాసుపల్లి**



**విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జనసేన పార్టీ నుంచి పోటీ చేసిన సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. మంగళవారం వెలువడిన ఫలితాలలో భాగంగా రిటర్నింగ్ అధికారుల నుంచి ఆయన విజయం సాధించినట్టు పత్రాన్ని అందుకున్నారు. ఆ నియోజకవర్గంలో వంశీకృష్ణ శ్రీనివాస్‌కు 97,868 ఓట్లు వచ్చాయి. సమీప అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ 23, 274 ఓట్లు దగ్గర ఆగిపోయారు. ఆ నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 1,39,339 ఓట్లు పోలయ్యాయి. ఆ నియోజకవర్గంలో 2014 లో వాసుపల్లి గణేష్ కుమార్ టిడిపి నుంచి పోటీ చేసి 66,686 ఓట్లు సాధించారు. వైసీపీ అభ్యర్థి కోలా గురువులు 48,370 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. 2019లో కూడా వాసుపల్లి గణేష్ కుమార్ రెండోసారి టిడిపి నుంచి పోటీ చేసి 52, 172 ఓట్లు సాధించి ఎమ్మెల్యే అయ్యారు. వైసీపీ నుంచి ద్రోణం రాజు శ్రీనివాసరావు 48,443 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచా రు. జనసేన పార్టీ నుంచి గంపల గిరిధర్ 18, 119 ఓట్లు వచ్చాయి. టిడిపిలో గెలిచిన ఎమ్మెల్యే వాసుప ల్లి మూడేళ్ల కిందట వైసీపీలో చేరారు. 2024 ఎన్నికల్లో వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి మూడో సారి పోటీ చేసి 23 వేల ఓట్లతో ఘోర పరాభవానికి గురయ్యారు. ఏది ఏమైనప్పటికీ జనసేన పార్టీ నుంచి సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ 64, 594 ఓట్లు మెజారిటీతో విజయ దుందుభి మోగించారు.

## శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రీ భరత్

**- 21 రౌండ్లు పూర్తయ్యేసరికి 4 లక్షల 86 వేల 819 ఓట్లు మెజారిటీ..**



**విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** స్థానిక శ్రీ వరహాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ మంగళవారం దర్శించుకున్నారు. గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ భరత్ మంగళవారం ఓట్లు లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుండగా మొదట నుంచి ఆయనకు ఆదిఖ్యత రావడంతో శ్రీ భరత్ శ్రీ వరలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు పయనయ్యారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనం చేయించి స్వామివారి దర్శనం చేయించారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయానికి 21 రౌండ్లు పూర్తి అయ్యేసరికి శ్రీ భరత్ కు వచ్చిన ఓట్లు మెజారిటీ ఈ విధంగా ఉన్నాయి. 8 లక్షల 80 వేల 174 ఓట్లు వచ్చాయి. సమీప ఎంపీ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మికి 3 లక్షల 93,355 ఓట్లు సరిపెట్టుకున్నారు. శ్రీ భరత్ 4 లక్షల 86 వేల 819 ఓట్లతో ముందంజలో ఉన్నారు. గత 2019లో శ్రీ భరత్ టిడిపి నుంచి పోటీ చేసి 4 లక్షల 32,492 ఓట్లు మాత్రమే సాధించారు. మొదటి స్థానంలో ఎంపీగా ఎంవీవీ సత్యనారాయణ 4,36,906 ఓట్లతో విజయం సాధించారు. మూడు ఎంపీ అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి జెడి లక్ష్మీనారాయణ 2 లక్షల 88 వేల 874 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. నాలుగో స్థానంలో బిజెపి నుంచి దగ్గుబాటి పురందరేశ్వ రికీ, 33,892 నోట్లు వచ్చాయి. అప్పుడు బిజెపి జనసేన టిడిపి వేర్వేరుగా పోటీ చేశాయి. 2024లో కూటమి పేరుతో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడిగా పోటీ చేయడంతో శ్రీ భరత్‌కు భారీ మెజారిటీ దక్కింది.

## నిరుద్యోగ జేపసీ ఆధ్వర్యంలో విజయోత్సవం




**విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** ఏపీ నిరుద్యోగ జేపసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత కుమార్ ఆధ్వర్యంలో హలో ఏపీ- బైబై వైసిపి అన్న నినాదాలతో ఫ్లకార్డులతో భాజాభజంత్రీలతో గెలిచిన కూటమి అభ్యర్థులకు స్వాగతం పలికారు. విశాఖ ఉత్తరంలో విష్ణుకుమార్ రాజుకి, పంచకర్ల రమేష్ బాబుకి, సీఎం రమేష్‌కు తదితరులకు అభినందనలు తెలియజేశారు. నిరుద్యోగ యువత రాష్ట్రవ్యాప్తంగా నడుం బిగించి కంకణం కట్టుకుని మనిషి 10 ఓట్లు వేయించి కుటమిని అధికారంలోకి తెచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు హేమంత్ తెలియజేశారు. భవిష్యత్తులో చట్టసభల్లో నిరుద్యోగ యువతకు స్థానం కల్పించాలని అన్నారు.



విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబుకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న పరిశీలకులు అమిత్ శర్మ, రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్..




విశాఖ ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన భాజపా అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజుకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి డి.అఖిల తదితరులు ఉన్నారు.



విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ స్థానం నుంచి గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పీజీవిఆర్ నాయుడు (గణబాబు)కు ధృవీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్ తదితరులు ఉన్నారు.

## ప్రజా తీర్పును శిరసా వహిస్తా

**- కార్యకర్తలు అధైర్య పడవద్దు... - నేను ఎల్లప్పుడూ అండగా ఉంటా.. - వైసిపి ఓటమిపై కేకే రాజు**



**విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వెలువడిన ఫలితాలలో వైసిపి పరాజయం పొందడంతో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు స్పందించారు. ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై ప్రజా తీర్పును శిరసా వహిస్తానని అన్నారు. ఈ ఫలితాలను చూసి ఎవరు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్తకు నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని కార్యకర్తలను ఓదార్చారు. అలాగే జరిగిన ఎన్నికల్లో నా వెంటే ఉంటూ రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త కు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## కలిసొచ్చిన జనసేన.. చరిత్ర సృష్టించిన బుచ్చిబాబు

**కాట్రేనికోన,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** జిల్లాలోనే ప్రత్యేక రాజకీయ మార్కు కలిగిన ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) చరిత్ర సృష్టించారు. తన సమీప వైకాపా అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌పై సుమారు నాబాయి ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇప్పటి వరకూ ముమ్మిడివరం నియోజకవర్గ చరిత్రలోనే ఇంత భారీ మెజారిటీ ఏ పార్టీకీ లభించలేదు. రాజకీయ దురంధరులైన బత్తిన సుబ్బారావు, జి.ఎం.సి బాలయోగి లాంటి యోధాను యోధులు పోటీచేసినప్పుడే ఇంతటి భారీ మెజారిటీ ఎప్పుడూ నమోదైన సంఘటనలు కాలేదు. ముమ్మిడివరం నియోజకవర్గంలో కూటమి తరుపున పోటీచేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) తన ప్రత్యర్థి వైసిపి అభ్యర్థిపై ఘనవిజయం సాధించారు.

2014 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీనుండి రాజకీయ జీవితం ప్రారంభించిన దాట్ల ఆ ఎన్నికలలో తన ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి గుత్తుల సాయి శ్రీనివాస్‌పై 29,000 ఓట్లతో ఘనవిజయం సాధించారు. అనంతరం 2019 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం, వైసిపి, జనసేన ముక్కోణపు పోటీలో తన ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పై సుమారు 5,000 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఈ ఎన్నికలో మూడవ స్దానంలో నిలిచిన జనసేన పార్టీ అభ్యర్థి పితాని బాలకృష్ణ 33,334 ఓట్లను కొల్లగొట్టారు. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలిసి పోటీ చేయడంతో సుమారుగా 40,000 ఓట్లతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఘనవిజయం సాధించడం విశేషం. 2014 వ సంవత్సరంలో ముమ్మిడివరం నియోజకవర్గంలో బుచ్చిబాబు చేసిన అభివృద్ధి, స్వతహాగా సౌమ్యుడు, మంచివాడుగా ముద్ర పడడంతోఈ ఎన్నికలలో బుచ్చిబాబుకు బాగా కలిసొచ్చింది. దీనితో పాటుగా తెలుగుదేశం పార్టీ హవా బలంగా వీచడంతో సుమారు 40,0000 ఓట్ల మెజార్టీ సాధించి అపూర్వమైన విజయం సాధించారు. మొదటి నుండీ మత్స్యకారులు, ఎస్.సి, బిసి సామాజిక వర్గాల ఓట్లపై ఆశలు పెట్టుకోగా, ఆయా సామాజిక వర్గాల ఓటర్లు వైసిపికి మొండిచెయ్యి చూపించారు. దీనితో వైసిపి అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఘోర పరాజయం చవిచూసారు. ఈ ఎన్నికలలో జనసేన పార్టీ ప్రభావం బలంగా పనిచేసిందని చెప్పవచ్చు. మొన్నటి వరకూ జనసేన పార్టీకి పనిచేసిన పితాని బాలకృష్ణ తనకు సీటు రాకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి ఎన్నికల ముందు వైసిపిలో చేరారు. పితాని కూడా తెలుగుదేశం పార్టీ గెలుపుపై ఏమాత్రం ప్రభావం చెయ్యలేకపోయారు. నాయకుడు పార్టీని వీడిపోయినా జనసేన కార్యకర్తలు అందరూ తమ అధి నాయకుడు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కలిసికట్టుగా శ్రమించి తెలుగుదేశం పార్టీకొరకు పనిచేయడంతో ఈ విజయం సాద్యమైంది.

## దోసకాయలపల్లిలో విజయోత్సవ సంబరాలు

**- మార్ని రాము ఆధ్వర్యంలో బొడ్డు కేక్ కటింగ్**



**కోరుకొండ, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో రాజానగరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ విజయంపై గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మార్ని రాము ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన విజయోత్సవ సంబరాలకు తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరిముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయోత్సవ వేడుకలు పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అదే విధంగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావడం, రాజానగరంలో జనసేన పార్టీ కూటమి అభ్యర్థి విజయం సాధించడం పట్ల బొడ్డు వెంకటరమణ చౌదరి, మార్ని రాము హర్షం వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎంతో విజ్ఞతతో తమ ఓటు హక్కు ఉపయోగించి, ప్రజా కోర్టులో తీర్పునిచ్చారని ఆయన వెల్లడించారు. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఏర్పాటు చేసే ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఈవిజయోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంటే కేశవరావు, తెలగంశెట్టి శ్రీను, మార్ని బుజ్జి, కందుల బాబు రాయుడు, అడపా వీరబాబు, మాధబోయిన అప్పారావు, కొండేటి ధర్మరాజు, ధారా రాము, మాజీ ఎంపీటీసీ కర్రి రాజు, దిడ్డి మాధవరావు,దోసకాయలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొత్తపాలెం లోకం వారి కోడలు "మాధవి ప్రసాద్"**

## విజయం పట్ల శుభాకాంక్షలు



**నరసాపురం/మొగల్తూరు,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** విజయనగరం జిల్లా బొబ్బిలి సామ్రాజ్యంలో నెల్లిమర్ల శాసనసభ నియోజకవర్గం నుండి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఘన విజయం సాధించిన పశ్చిమగోదావరి జిల్లా కొత్తపాలెం గ్రామానికి చెందిన లోకం వారి కోడలు లోకం మాధవి ప్రసాద్ ఎమ్మెల్యే వారికి, మరియు వారి కుటుంబ సభ్యులకు కొత్తపాలెం గ్రామ సర్పంచ్ లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) మరియు కొత్తపాలెం గ్రామ ప్రజలు మంగళవారం హర్ధిక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల శాసనసభ నియోజకవర్గం ఆదర్శవంతమైన నియోజకవర్గముగా అభివృద్ధి జరిపి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు.

## జ్యోతుల నెహ్రూ విజయానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

**- మండల టిడిపి అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ**



**కోరుకొండ, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ విజయానికి కృషి చేసిన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అందరికీ గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న ఓటర్లు మాత్రమే కాకుండా, రాష్ట్రంలోనూ, దేశంలోనూ వివిధ ప్రాంతాల నుండి ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చి, ఓటు వేయడం ద్వారా జ్యోతుల నెహ్రూ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# డోన్‌లో కోట్ల దే విజయం

## ఆర్థిక మంత్రి బుగ్గన ఆశలు గల్లంతు - 6049 ఓట్లతో కూటమి అభ్యర్థి గెలుపు





**డోన్, జూన్ 4: (ఆంధ్రపత్రిక):** కేంద్ర మాజీ మంత్రి డోన్ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఎట్టకేలకు విజయం సాధించారు. తమ సమీప ప్రత్యర్థి, రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పై 6049 ఓట్లతో కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఘన విజయం సాధించారు. డోన్ లో హోరా హోరీగా టిడిపి అభ్యర్థి కోట్ల ప్రకాష్ రెడ్డి మంత్రి వైసీపీ అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మధ్య ఎన్నికలు ఈనెల 13వ తేదీన జరిగాయి . సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను మంగళవారం జిల్లా కేంద్రమైన నంద్యాల లోని శాంతిరాం ఫార్మసీ నర్సింగ్ హోమ్ కాలేజీలో నిర్వహించారు. మొదటగా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లను కౌంటింగ్ మొదలు పెట్టారు. పోస్టల్ బ్యాలెట్ లో టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి 300 పైగా ఆధిక్యత లభించింది. ఆ తర్వాత ఈవీఎం మిషన్ల ద్వారా ఎన్నికల ఓటింగ్ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. డోన్ నియోజకవర్గం లోని మూడు మండలాలకు 21 రౌండ్లను కేటాయించి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటి రౌండ్ లోనే టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజారెడ్డిపై 555 ఓట్ల మెజార్టీని సాధించారు. అదేవిధంగా రెండవ రౌండ్లో 24 ఓట్లు, మూడవ రౌండ్ లో 329 ఓట్లు, నాలుగవ రౌండ్ లో 247 ఓట్లు, ఐదవ రౌండ్ లో 573 ఓట్లు, టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ఆదిత్య సాధించారు. అయితే ఆరవ రౌండ్ లో 695 ఓట్ల మెజార్టీని బుగ్గన రాజారెడ్డి సాధించారు. ఏడవ రౌండ్ లో టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య 51 ఓట్లు, ఎనిమిదవ రౌండ్లో 840 ఓట్లు, తొమ్మిదవ రౌండ్లో 318 ఓట్లు ఆదిక్యతను చాటుకున్నారు. పదవ రౌండ్లో రాజారెడ్డి 496 ఓట్లు మెజార్టీ రాగా 11 వ రౌండ్లో 998 ఓట్లు మెజార్టీ టిడిపికి దక్కింది. 12 రౌండ్లో బుగ్గనకు కేవలం 138 ఓట్లు మెజార్టీ రాగా 13వ రౌండ్ లో టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యకు 478 ఓట్లు ఆదిక్యత ను సాధించారు. 14వ రౌండులో వైసీపీ అభ్యర్థి బుగ్గనకు 1032 ఓట్లు ఆదిత్యత రాగా 15వ రౌండ్ లో టిడిపి అభ్యర్థికి కేవలం 50 ఓట్లు మెజార్టీ దక్కింది. 16వ రౌండ్ లో 1469 ఓట్లు మెజార్టీ టిడిపికి దక్కడంతో కోట్ల విజయం ఖరారైపోయింది. 17వ రౌండ్లో 224 ఓట్లు, 18వ రౌండ్ లో 251 ఓట్లు, 19వ రౌండ్లో 54 ఓట్లు, 20వ రౌండ్ లో 680 ఓట్లు, చివరి రౌండ్ అయినా 21వ రౌండ్లో 951 ఓట్లు టిడిపికి దక్కడంతో మాజీ కేంద్రమంత్రి, కూటమి అభ్యర్థి అయినా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విజయం సాధించారు. డోన్ నియోజకవర్గం లో 225163 ఓటర్లు ఉండగా 188187మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2014 ఎన్నికల్లో వై సిపి అభ్యర్థిగా పోటీ చేసిన బుగ్గన రాజారెడ్డి టిడిపి అభ్యర్థి కే ఇ ప్రతాప్ పై 12 వేల మెజార్టీతో గెలుపొందారు. అదేవిధంగా 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కే ఈ ప్రతాప్ పై రెండోసారి పోటీ చేసి 36 వేల మెజార్టీతో బుగ్గన రాజారెడ్డి గణ విజయం సాధించారు. గత ఐదు ఏళ్ళుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే హ్యాట్రిక్ కోసం మూడోసారి రంగంలోకి దిగిన బుగ్గన ఆశలు అడియాసలయ్యాయి. అనూహ్య రీతిలో గత మూడు నెలల క్రితం డోన్ బరిలో నిలిచిన కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆర్థిక మంత్రి బుగ్గనను 6049 ఓట్లతో ఓడించి సంచలనం సృష్టించారు. డోన్ లో ఆర్థిక మంత్రి బుక్కన రాజారెడ్డి విజయానికి తిరుగులేదని భావించే తరుణంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కోట్లను డోన్ బరిలోకి దించారు. తొలిసారి ఎమ్మెల్యే బరిలో నిలిచి విజయం సాధించిన కోట్లకు డోన్ ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నారు. డోన్ ఎమ్మెల్యేగా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఎన్నికైనట్లు నియామక పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. ఏదేమైనా మంచితనానికి మారుపేరుగా నిలిచిన కోట్ల కుటుంబాన్ని డోన్ ప్రజలు ఆదరించారనడం లో ఏలాంటి సందేహం లేదు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**ఆగిరిపల్లి ,జూన్ 4 (ఆంధ్రపత్రిక):**ఆగిరిపల్లి గ్రామంలో సగర పేట లో (రాష్ట్రంలోనూ, నూజివీడు నియోజకవర్గ అభ్యర్థి కొలుసు పార్థ సారథి గెలుపుతో)ఈరోజు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కొండ మంగయ్య ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి ఆలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా నూజివీడు తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త మదుపల్లి గోపాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రంగారావు, నంద్యాల ఆంజనేయులు, కఠారి వెంకటేశ్వరరావు, పెద్ద రంగారావు, జన్ని రాంబాబు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

### తెలుగుదేశం పార్టీ విజయం పట్ల తెలుగు తమ్ముళ్ల సంబరాలు





**ఎ.కొండూరు జూన్ 4 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం పట్ల ఎ.కొండూరు మండలంలో తెలుగు తమ్ముళ్లు టపాసులు, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపుతో పార్టీ శ్రేణులు,నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. తిరువూరులోగత 20 సంవత్సరాల తర్వాత టిడిపి విజయబావుటా ఎగరవేయడంతో తెలుగు తమ్ముళ్లు స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టి భారీ కేక్ కట్ చేశారు.

## ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



**ఉయ్యూరు, జూన్ 4: (ఆంధ్రపత్రిక):** ప్రతి విద్యార్థి గ్రంథలయాల లోఉ పుస్తక పటనాన్ని అలవాటు చేసుకోవాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం విద్యా ప్రవీణ్ సూచించారు. ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం నాడు విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించి చెప్పించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యా ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి చిన్నతనం నుండి పుస్తక పఠనం అలవాటు చేసుకుని మంచి విద్యావంతులుగా ఎదగాలని సూచించినారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులచే ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి బి రమణి, విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థి గిత్త జయ సూర్య విజయం



**నందికొట్కూర్ జూన్ 4 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రవ్యాప్తంగా మంగళ వారం జరిగిన ఎన్నికల ఫలితాల కౌంటింగ్ లో నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎస్సీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీచేసిన,గిత్త జయ సూర్య, సమీప వైసీపీ అభ్యర్థి డాక్టర్, దారా, సుధీర్ పై 9748ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు, వైసీపీకి కంచుకోటగా భావించిన నందికొట్కూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి జయ సూర్య, విజయం కోసం కృషి చేసిన నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ శివానందరెడ్డి కృషి ఫలించింది, తన విజయం కోసం కృషి చేసి, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నాకు టికెట్ ఇప్పించే బాధ్యత తీసుకున్న, మండ్రా శివానందరెడ్డి కి నియోజకవర్గ టిడిపి నాయకులకు జనసేన,బిజెపి నాయకులకు జయ సూర్య ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు, నియోజకవర్గ ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, ఇచ్చిన హామీల అమలకు కృషి చేస్తానన్నారు, జయ సూర్య విజయం పట్ల మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పదివేల పైనే మెజార్టీతో గెలిపించడం అభినందనీయమన్నారు, గెలుపు కోసం కృషి చేసిన, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు, శాంతి నీకాపాడడం మన బాధ్యత అని, జయ సూర్య విజయం పట్ల సంబరాలు చేసుకోవడంలో తప్పు లేదని, ఒకరికి ఇబ్బంది లేకుండ,నాయకులు కార్యకర్తలును రెచ్చగొట్టేలా సంబరాలు జరుపుకోవద్దని కార్యకర్తల కు సూచించారు.

## పత్తికొండలో కె ఇ శ్యాం బాబు ఘన విజయం



**పత్తికొండ ,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** కర్నూలు జిల్లా పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కేఈ శ్యాంబాబు వైఎస్ఆర్ పార్టీ , సీటింగ్ ఎమ్మెల్యే శ్రీదేవి పైన 14263 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కేఈ శ్యాంబాబు, వైయస్సార్ పార్టీ అభ్యర్థిగా నిలబడిన ఎమ్మెల్యే శ్రీదేవి పై ఓటమి చెందారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన శ్రీదేవి దాదాపు 40000 పైచిలుకు ఓట్ల తో కేఈ శ్యాంబాబు పై భారీ మెజార్టీతో గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభమైనప్పటినుండి మొదటి రౌండులో శ్రీదేవి 930 ఓట్ల మెజార్టీ రాగా రెండవ రౌండ్ నుండి చివరి రౌండు 19వ రౌండ్ వరకు ఓట్ల లెక్కింపు జరగగా అన్ని రౌండ్లలో కె శ్యాంబాబు తమ సమితి శ్రీదేవి పై మెజార్టీని సాధిస్తూ వచ్చారు. దీంతో శ్యాంబాబు టిడిపి పార్టీ అభ్యర్థిగా పత్తికొండ ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. దీంతో పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గంలో మళ్లీ టీడీపీ జెండా ఎగురవేసినట్లు అయ్యింది. టిడిపి నాయకులు ,శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు.

## మర్యాదపూర్వకంగా జీవి ఆంజనేయులు సతీమణి తనయుడిన కలిసి శాలువా కప్పిన టిడిపి నాయకులు



**వినుకొండ,జూన్ 4, (ఆంధ్రపత్రిక) :** తెలుగు దేశం పార్టీ ప్రియతమ నాయకులు జి. వి ఆంజనేయులు తెలుగు దేశం పార్టీ వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిచినా సందర్భంగా జి. వి ఆంజనే యులు సతీమణి లీలావతి ని ఆయన తనీయుడు హరీష్ బాబు ని దాసరి కోటేశ్వరరావు ఆయన సతీమణి సుబ్బులు వీరికి జి.వి ఆంజనే యులు ఎమ్మెల్యేగా గెలిచినా సందర్భంగా వారికి శాలవలు కప్పి సన్మానం చేసి అభినందనలు తెలియపరిచారు.

## జనహృదయనేతకు జై కొట్టిన ప్రజలు



**అనకాపల్లి,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** జన హృదయనేతకు అనకా పల్లి ప్రజలు జై జై లు. కొట్టారు. ఘన విజయాన్ని అందించారు. జనసేన బిజెపి టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను భారీ విజయాన్ని కట్టబెట్టింది.. జన హృదయ నేతకు దాదాపుగా పట్టం కట్టింది మధ్యాహ్నం కడపటి వార్తలు అందేసరికి 15 రౌండ్ లోనే 48000 పై మెజారిటీతో విజయ పదం వైపు దూసుకు పోతున్నారు.. అనకాపల్లికి అసలు సిసలైన జన హృదయ నేత రామకృష్ణ అని నొక్కి వక్కాణించారు .అన్ని వర్గాలు అన్ని పార్టీలు సహ కారంతో అనూహ్య విజయాన్ని సొంతం చేసుకోనున్నారు. 1989 లో అనకాపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసి తొమ్మిది ఓట్లతో అనూహ్య విజ యాన్ని సొంతం చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించారు. తిరిగి 1991 లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో 11 వేల పైచిలుకు ఓట్లు మెజారి టీతో విజయం సాధించారు. తిరిగి 1996లో పోటీ చేసినప్పటికీ ఓటమి చెందారు. 1999లో అనకాపల్లి శాసనసభకు పోటీ చేశారు. అప్పుడు కూడా ఓటమికి అంగీకరించక తప్పలేదు. 2004లో శాసనసభకు పోటీ చేసిన కొణతాల కాంగ్రెస్ నుండి 17వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించి వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహించారు.. 2009లో ఓటమి చెందినప్పటికీ నిరుత్సాహపడకుండా తన రాజ కీయ ప్రస్థానాన్ని కొనసాగించారు.. అన్ని వర్గాలను కూడగ ట్టారు ఎన్నికలంటే ఎలా చేయాలో చేసి చూపించారు మొదటినుంచి విజయం ఖాయమని తేలినప్ప టికీ మెజారిటీ దాదా పు 30 వేల వరకు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు.. ఆ దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు.. ఉన్నత మైన కుటుంబంలో పుట్టిన ఆయన బెల్లం వ్యాపారిగా సాల్ట్ సుర్జెంటుగా కొద్ది రోజులు కాలం గడిపిన తర్వాత రాజకీయ రంగం వైపు ప్రవేశించారు. నలుగురు కుమార్తె లు ఉన్నారు. సోదరుడు లక్ష్మీనారాయణ వర్తక సంఘం అధ్యక్షు డిగా వ్యవహరిస్తుండగా రఘునాథ్ మహిళా కళాశాల కరస్పాం డెంట్ గా వ్యవహరిస్తున్నారు. నర్సింగ్ కాలేజీని నడుపుతున్నారు. ఇలా ప్రజల జీవితాలతో మమేకమైన రామకృష్ణ కుటుంబం తిరిగి మళ్లీ తెరపైకి వచ్చింది ఈ నెల 9న జరిగే మంత్రి వర్గ ప్రమాణ స్వీకారంలో ఆయన కీలక బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా. వేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రీతిపాత్రమైన రామ కృష్ణ చంద్రబాబుకు కూడా మంచి ఇష్టమైన వ్యక్తి కాబట్టి తప్ప కుండా మంత్రి పదవి రావచ్చు అని అంతా భావిస్తున్నారు. రామ కృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు నిర్వహించి అనకా పల్లి జన హృదయ నేతగా పేరును సొంపు చేసుకోవాలని ఆశిద్దాం..

## ప్రజాసేవకే జీవితం అంకితం

### తిరువూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : కొలికపూడి



**ఎ.కొండూరు జూన్ 4 (ఆంధ్రపత్రిక) :** తిరువూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం నోవా కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా జనసేన, బిజెపి, తెలుగు దేశం పార్టీ నాయకుల విశేష కృషి ఫలితంగా భారీ మెజార్టీతో విజయం సాధించి తిరువూరు చరిత్రను తిరగరాశానని, తన విజయాన్ని మహిళా కార్యకర్తలకు,యువతకు అంకితం చేస్తున్నా నన్నా రు, రాష్ట్రంలో సైకోపాలన పోయి సైకిల్ రాజ్యం వచ్చిందన్నారు. అమరావతి నిర్మాణం ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రజలు కుల, మత, ప్రాంతాలకు రాజకీయాలకతీతంగా ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబుకు ముఖ్యమంత్రి పట్టం కట్టారన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అవ్వటం చారిత్రక అవసరం ఎంతైనా ఉందని, ప్రజలు తమ ఓటు ద్వారా ఒక నిశ్శబ్ద విప్లవం ద్వారా రుజువు చేశారన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఆశీస్సులతో తిరువూ రు నియోజకవర్గాన్ని అన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానన్నారు. తిరువూరులోనే నివాసం ఉండి,ప్రజా సమస్యలపై దృష్టి సారించివాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన గెలుపుకు కృషిచేసిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## అంబరాన్ని అంటిన సంబరాలు

### హల్చల్ చేసిన తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు



**ఆగిరిపల్లి,జూన్ 4 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో "నూజివీడు నియోజక వర్గం లో కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి గెలుపుతో"తెలుగుదేశం మిత్రపక్షాలు నాయకులు సంబరాలు చేసుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండే తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు హల్ చల్ చేశారు. మండలంలో షుమారు 3300 ఓట్లు (ఊహించని మెజారిటీ)తెలుగుదేశానికి మెజారిటీ రాగా ఆగిరిపల్లిలో నే కూటమి అభ్యర్థికి షుమారు 1300 ఓట్లు మెజార్టీ వచ్చినవి. ఆగిరిపల్లి లోని బస్టాండ్ సెంటర్లో ఉన్న తెలుగుదేశం స్థూపం వద్ద గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి నర్సయ్య ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి లడ్డూలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ భాషా ,మదుపల్లి గోపాల్, బెజవాడ శ్రీనివాసరావు, బండారు నాగరాజు, యండూరు రాంబాబు, నాగభూషణం, కొవ్వలి బాబురావు, చాంద్ భాషా, కుందా శ్రీనివాసరావు, యండూరు ప్రణీత్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు, జన సైనికులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## శాసనసభలో ప్రతిపక్షపార్టీ హోదా కోల్పోయిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**కొరిశపాడు ,జూన్ 4 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో జరిగిన 2024 శాసనసభ సాధారణ ఎన్నికల్లో ఇప్పటి వరకు అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష పార్టీ హోదా కోల్పోయింది. 175 శాసనసభ సీట్లున్న అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలంటే కనీసం18 సీట్లు అయినా గెలవాల్సిఉన్నది. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కేవలం11సీట్లు మాత్రమే వచ్చాయి. కూటమి పార్టీలో భాగస్వామి పార్టీ అయినా జనసేనపార్టీ 21 సీట్లతో గెలుపొంది ప్రతిపక్ష పార్టీ హోదా నిలబెట్టుకుంది టీడీపీ పార్టీ 135 రాగా భాగస్వామి పార్టీలైన జనసేనకు 21 సీట్లు వచ్చాయి. బీజేపీ కి 8 సీట్లు వచ్చాయి. ఇప్పుడు వరకు అధికారంలో ఉన్న వైసీపి పార్టీకి కేవలం 11సీట్లు మాత్రమే వచ్చి ప్రతిపక్ష పార్టీ హోదాను కోల్పోయింది. ప్రభుత్వ సొమ్ము దేవుడు ఖజానా సొమ్ము లాంటిది.ఏ పార్టీ ఉన్న అధికారంలో ఉన్న ఉచితాల పేరుతో ప్రజలకు పంచకూడదని 2009-2014 సంవత్సరాలలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా లక్షల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేసిందని, 2014లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం రైతులకు మహిళలకు రుణ మాఫీ చేశారని అందుకే 2014లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 2019లో రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికాం కోల్పోయిందని ప్రజల చర్చించుకుంటున్నారు. మహిళలకు రైతులకు, ఉచితాలు ఇచ్చే కంటే ఆదాయం వచ్చే వసతి కల్పించాలని తద్వారా కుటుంబం ఆదాయం పెంచుకోవాలే తప్ప ప్రభుత్వం విరివిగా ఉచితాలు ఇస్తే ఏ పార్టీ కి అయినా తగిన గుణపాఠం తప్పదని తప్పదని మేధావులు అంటున్నారు.

## అద్దంకి నియోజకవర్గం నుండి వరుసగా నాలుగోసారి గొట్టిపాటి రవికుమార్ గెలుపు



**కొరిశపాడు మే4(ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం నుండి వరుసగా నాలుగోసారి శాసనసభ్యులుగా గొట్టిపాటి రవికుమార్ గెలుపొందారు తమ సమీప ప్రత్యర్థి అయినా వైసిపి అభ్యర్థి పానెం చిన్న హనుమిరెడ్డి పై 25578 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున మార్టూరు నియోజకవర్గం లో మొదలైన గెలుపు ప్రస్థానం 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున కరణం బలరాం కృష్ణమూర్తి కి 70764 ఓట్లు రాగా గొట్టిపాటి రవికుమార్ కు 86035 ఓట్లు పోల్ కాగా 15764 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు 2014 లోవైసీపీ పార్టీ తరపున కరణం వెంకటేష్ కు 95302 ఓట్లు రాగా రవికుమార్ కు 99537 ఓట్లు పోల్ కాగా 4235 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. 2019 వైసీపీ పార్టీ తరపున బాచిన చెంచు గరటయ్య కు 92554 ఓట్లు పోల్ కాగా రవికుమార్ కు 105545 ఓట్లు పోల్ కాగా 12991 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు తాజాగా 2024 సాధారణ ఎన్నికలలోవైసీపీ అభ్యర్థి పాణెం చిన్న హనీమిరెడ్డి పై 25578 ఓట్లతో గెలుపొంది. తనరికార్డ్ ను తానే అధిగమించారు. వరుసగా నాలుగు సార్లు అద్దంకినియోజకవర్గం నుండి వరుస విజయాలు సాధించారు.

నియోజకవర్గంలోనే కార్యకర్తలు బాణాసంచాల పేల్చి సీట్లుపంచుకొని సంబరాలు జరుపుకుంటున్నారు. త్వరలో జరగబోయే చంద్రబాబు నాయుడు క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి వస్తుందని నియోజకవర్గ ప్రజల ఆశిస్తున్నారు .

## నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి ఘనవిజయం



**నందికొట్కూరు,మే4(ఆంధ్రపత్రిక):** నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి ఘనవిజయం సాధించారు, సమీప వైసిపి అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి పై 104000, ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

దీంతో పార్లమెంటు పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు, ఈమె విజయం కోసం,పార్లమెంట్ పరిధిలో, కృషిచేసిన, టిడిపి నాయకులు, బిజెపి, జనసేన నాయకులకు, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు,



ఎన్నికల కౌంటింగ్ అనంతరం విజయవాడ సమీపంలోని మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయానికి చేరుకుని, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి అభ్యర్థి చంద్రబాబు నాయుడు.









అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో టీడీపీ ఆధిక్యంలోకి దూసుకెళ్లిన సందర్భంగా మంగళగిరి పార్టీ కార్యాలయంలో వేడుకలు చేసుకున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు


















# రాజకీయాల్లో పడిలేచిన కెరటం

## ఎపిలో పవన్ కళ్యాణ్ భారీ హిట్టు

**అమరావతి,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమాతో చలన చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టిన పవన్ కళ్యాణ్.. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఎదిగాడు. హిట్ ఫ్లాప్ లతో సంబంధం లేకుండా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులను అలరిస్తూనే ఉన్నాడు. అందరి హీరోలకు అభిమానులుంటారు. అన్న మెగా స్టార్ చిరం జీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువనేతగా రాజకీయంలో అడుగు పెట్టాడు. రాజకీయంగా అన్నతో విభేధించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన పవన్ కళ్యాణ్ అనూహ్యంగా జనసేన పార్టీని స్థాపించాడు. అయితే 2014 లో నవ్యాంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్డీయే కూటమికి బేషరత్తుగా తన మద్దతు ప్రకటించాడు. ప్రభుత్వం పని తీరు నచ్చక పోతే నేను ప్రశ్నిస్తా అని అన్న జనసేనాని.. అప్పటి నుంచి అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా తనకు అన్యాయం అన్న విషయంపై, ప్రభుత్వంలో జరిగే అవకతవకలపై తన గళం వినిపిస్తూనే ఉన్నాడు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఒంటరిగా పోటీకి వెళ్ళిన పవన్ కళ్యాణ్ ఘోర పరాజయాన్ని పొందాడు. తాను పోటీ చేసిన విశాఖ, భీమవరం నుంచి మాత్రమే కాదు.. ఒక్క రాజోలు నియోజక వర్గం ఎమ్మెల్యే రాపాక మినహా మిగిలిన జనసేన అభ్యర్థులు కూడా ఓటమి పాలయ్యారు. అప్పుడు సర్వత్రా విమర్శలను ఎదుర్కొన్నాడు. వైసిపీ ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీరుపై సునిసిత విమర్శలు చేస్తూ.. ప్రజలు కష్టాల్లో తానున్నాను అంటూ భరోసాగా నిలిచాడు. అన్నదాతలకు మాత్రమే కాదు చేనేత కార్మికులకు.. ఇలా బాధితులకు అండగా నిలిచాడు. తన సొంత డబ్బులకు బాధిత కుటుంబాలకు ఇచ్చి అండగా నిలిచాడు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయంలో పరామర్శకు వెళ్ళిన పవన్ హటాత్తుగా మీడియా ముందుకు వచ్చి ఎన్నికల్లో టిడిపీ, జనసేన కలిసి పోటీ చేస్తుంది అని ప్రకటించాడు. అంతేకాదు.. ఏపీ ప్రజల ప్రయోజనం కోసం తనని తానూ తగ్గించుకుని మరీ తక్కువ సీట్లతోనే పోటీకి వెళ్ళడమే కాదు.. బీజేపిని కూడా కూటమితో కలిసి నడిచేలా చేయడంలో పవన్ పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే.. పిఠాపురం నుంచి బరిలోకి దిగిన పవన్ కళ్యాణ్ ను ఓడించడం కోసం అధికార వైసిపీ ప్రభుత్వం రాజకీయ ఉద్దండులను రంగంలోకి దింపింది. స్వయంగా సిఎం జగన్ .. వైసిపీ అభ్యర్థి వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సిఎం పదవిని ఇస్తానని ప్రకటించారు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ గెలుపు నల్లేరు మీద నడకలా సాగింది. పవన్ మీద అభిమానంతో మెగా హీరోలు మాత్రమే కాదు అనేక మంది మేము సైతం అంటూ మద్దతు తెలిపారు.

# మంగళగిరిలో లోకేశ్ విజయం

## ఓడిన చోటే నిలబడి గెలిచిన యువనేత

**మంగళగిరి,జూన్ 4 (ఆంధ్రపత్రిక):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసిన నారా లోకేష్ ఓటమి పాలయ్యారు. ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే వెదుక్కోవాలన్నట్టుగా ఈసారి మంగళగిరి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. గత ఐదేళ్లుగా నారా లోకేష్ ఎన్నో రకాల విమర్శలను ఎదుర్కొంటూ వస్తున్నారు. మంగళగిరిలో ఓటమి పాలయ్యారంటూ వైసీపీ నేతలు ఆయనను ఎన్నో విధాలుగా అవమానించారు. వాటన్నింటికీ నారా లోకేష్ తన విజయంతో సమాధానం చెప్పారు. తానేమీ తన కంచుకోట నుంచి పోటీ చేయడం లేదని.. టీడీపీ వీక్‌గా ఉన్న స్థానం నుంచి పోటీ చేశానని.. తిరిగి అదే స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధిస్తానని లోకేష్ పలుమార్లు చెప్పారు. ఇప్పుడు ఆయన విజయం వైసీపీకి చెంపపెట్టు అని చెప్పాలి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని చరిత్ర సృష్టించే దిశగా పరుగులు తీస్తోంది. ఇప్పటి వరకూ విజయం సాధించిన టీడీపీ అభ్యర్థులు ఎవరెవరంటే..రాజమండ్రి గ్రామీణంలో గోరంట్ల బుచ్చయ్యచౌదరి... రాజమహేంద్రవరంలో ఆదిరెడ్డి వాసు... కొవ్వూరులో టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు.. గాజువాకలో పల్లా శ్రీనివాసరావు.. పాలకొల్లులో నిమ్మల రామానాయుడు.. ఉరవకొండలో పయ్యావుల కేశవ్.. ప్రొద్దుటూరులో వరదరాజుల రెడ్డి విజయం సాధించారు. ఇక అనపర్తి నుంచి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి విజయం సాధించారు. నిమ్మల రామానాయుడు 69 వేల మెజార్టీతో విజయం సాధించడం విశేషం. అనపర్తిలో బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించారు.

# యూపీలో బీజేపీకి షాకింగ్ ఫలితాలు..

- గతంలో 64 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే కూటమి
- 35 స్థానాల్లో మాత్రమే జయకేతనం దిశగా అడుగులు

**న్యూఢిల్లీ, జూన్ 4 :** ఢిల్లీలో అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ఉత్తరప్రదేశ్ గుండా వెళ్లాలని చమత్కరిస్తుంటారు. ఈ రాష్ట్రంలో అత్యధికంగా 80 సీట్లు ఉన్నాయి. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ మెరుగైన ఫలితాలను రాబట్టింది. ప్రధాని మోదీ స్వయంగా యూపీలోని వారణాసి నుంచి రెండు సార్లు ఘనవిజయాన్ని నమోదు చేశారు. బీజేపీకి రాజకీయ కేంద్రంగా ఉత్తరప్రదేశ్ ఉంటుంది. రామాలయం వంటి సున్నితమైన అంశాన్ని ఆయుధంగా రాజకీయాలు చేసే ఈ పార్టీకి యూపీ ముఖ్యమైన రాష్ట్రం. ఈ ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు పలుమార్లు రామ మందిర ప్రస్తావన తెచ్చారు. కానీ, ఈ సారి ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోతున్నట్టు కనిపిస్తున్నది. ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇండియా కూటమి అనుకున్నదానికంటే అద్భుతమైన ఫలితాలను రాబట్టుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో తొలి రౌండ్‌లలో ఇండియా కూటమి.. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ ఒంటరిగా బీజేపీని కట్టడి చేస్తున్నదని అర్థమవుతున్నది. యూపీలో 80 పార్లమెంటు స్థానాల్లో ఫలితాల సరళి ఇలా ఉన్నది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ప్రకారం 80 సీట్లల్లో బీజేపీ 35 స్థానాల్లో, సమాజ్‌వాదీ 34 స్థానాల్లో, కాంగ్రెస్ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. ఇండియా కూటమి 42 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. ఎన్డీయే కూటమి 38 సీట్లల్లో ముందంజలో ఉన్నది. అనూహ్యంగా ఇక్కడ బీఎస్పీ ఒక్క సీటులోనూ ఆధిక్యంలో లేదు. కాగా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని రౌండ్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై వెనుకబడ్డారు. రాహుల్ గాంధీ ఈ సారి అమేథీలో కాకుండా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ నుంచి బరిలో నిలిచి లీడ్‌లో ఉన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని అమేథీలో ఓడించి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్మృతి ఇరానీ ప్రస్తుతం ఈ స్థానంలో వెనుకంజలో ఉన్నది. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ ముందంజలో ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి 64 సీట్లు గెలుచుకుంది. ఇందులో 62 స్థానాలను బీజేపీ గెలిచింది.

# బీజేపీ హవాకు దీదీ అడ్డుకట్ట..

**న్యూఢిల్లీ,జూన్ 4 :** పశ్చిమ బెంగాల్‌లో దీదీ హవా కొనసాగుతున్నది. స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా సింగిల్ హ్యాండ్‌తో తడాఖా చూపిస్తా అన్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ దూసుకు పోతున్నది. మూడొంతుల సీట్లల్లో ఆధిక్యత కనబరుస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 42 లోక్ సభ స్థానాలు ఉండగా.. అందులో 32 సీట్లల్లో టీఎంసీ లీడ్‌లో ఉన్నది. బీజేపీ 9 స్థానాలకే పరిమి తమైంది. కాంగ్రెస్ కూటమి ఒక్క స్థానంలో ముందంజలో ఉన్నది. ప్రతిపక్ష పార్టీలు అధి. కారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ బీజేపీ హవా కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ మాత్రం కమలదళానికి అడ్డుకట్ట వేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే పార్లమెంటు ఎన్నికల్లోనూ తృణమూల్ కాంగ్రెస్ సత్తా చాటుతున్నది. 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వందిమాగదుల శక్తిని ఒడ్డింది. కేంద్రమంత్రులంతా క్యూ కట్టి మరీ బెంగాల్‌లో ప్రచారం చేశారు. కానీ, దీదీని తట్టుకోలేకపోయారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అంతకు ముందు కంటే ఒక్క సీటు కూడా తగ్గకుండా పైపెచ్చు మరో సీటు పెంచుకుని టీఎంసీ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల అనంతరం, రాష్ట్రంలో అల్లర్లు రేగాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందు సందేశ్‌కాలి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇది టీఎంసీని దెబ్బ తీస్తుందని అనుకున్నారు. కానీ, ఆ తర్వాత ఘటన గురించి భిన్నమైన వాస్తవాలు ముందుకు వచ్చాయి. దీదీ ఎప్పటిలాగే తన హవాను కొనసాగించారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ టీఎంసీ తన మార్క్ రిజల్ట్ ను తెచ్చుకునే అవకాశాలు ఉన్నట్టు ఫలితాల సరళి ద్వారా తెలుస్తున్నది. దీంతో ఫైర్ బ్రాండ్ దీదీని అడ్డుకోవడం అంత సులువు కాదని, స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా ఆమె జైత్రయాత్ర కొనసాగిస్తా రనే అంచనాలు వస్తున్నాయి.



చారిత్రాత్మక విజయం సాధించి, మంగళగిరి కార్యాలయానికి విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి అపూర్వ ఘనస్వాగతం పలికిన జనసైనికులు,వీర మహిళలు..

# కూటమి క్లీన్‌స్వీప్

**అమరావతి, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** ఏపీలో టిడిపి కూటమి విజయం సాధించాయి. ఎగ్జిట్ పోల్స్‌ను మించి ఫలితాలు వచ్చాయి. చంద్రబాబు చాణక్యం ఫలించింది. ఇప్పుడున్న ట్రెండ్స్‌ని బట్టి చూస్తే.. 164 పైచిలుకు స్థానాల్లో విజయం సాధించాయి. సీఎం జగన్ తప్ప మిగతా మంత్రులంతా ఓటమిదిశగా ఉన్నారు. పలు జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లోనూ అదే జోరు కనబరుస్తోంది. మొత్తం 25కు గానూ.. 22 చోట్ల కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది. తెలుగుదేశం పార్టీ చరిత్రలో అతిపెద్ద విజయం దిశగా పయనిస్తోంది. దీంతో టీడీపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలుగుదేశంపార్టీ మొత్తం 144 సీట్లలో పోటీ చేయగా అందులో 135 స్థానాల్లో గెలిచింది. అలాగే జనసేన 21 స్థానాల్లో పోటీ చేయగా 21 స్థానాల్లో గెలిచింది.ఏపీలో కూటమి అభ్యర్థుల హవా కొనసాగుతోన్న తరుణంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. టీడీపీ కార్యాలయం వద్ద సీఎం సీఎం అంటూ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఏపీలో ఫలితాలు ఊహించేందుకు వీలు లేకుండా పోయింది. ఒక్క సీఎం జగన్ మినహా మిగిలిన వారందరూ వెనుకంజలో ఉన్నారు. ఏపీలో ఫలితాలు ఊహించేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన జగన్ రాజీనామాకు సిద్ధపడ్డారు. మంత్రులు అంబటి రాంబాబు, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెనుకంజలో ఉన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం వెనుకంజంలో ఉన్నారు. రాజకీయంగా తలపండిన సీనియర్ నాయకులు, హేమాహేమీలందరూ వెనుకంజలో ఉన్నారు. పిన్నెపి విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాల్, దాడిశెట్టి రాజా, తానేటి వనిత వీరందరూ వెనుకంజలో ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో టిడిపి అభ్యర్థులు ఆధిక్యతలో ఉన్నారు. ఆళ్లగడ్డలో టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, జమ్మలమడుగు తెదేపా అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, తాడికొండలో తెదేపా అభ్యర్థి తెనాలి శ్రవణ్‌కుమార్, తాడేపల్లిగూడెంలో జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, పాలకొల్లులో తెదేపా అభ్యర్థి నిమ్మల రామానాయుడు, సంతనూతలపాడు తెదేపా అభ్యర్థి విజయ్‌కుమార్, గురజాలలో ఆధిక్యంలో తెదేపా అభ్యర్థి యరపతినేని కొనసాగుతున్నారు. కళా వెంకట్రావు కూడా ఆధిక్యంలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కౌంటింగ్ కేంద్రాల నుంచి కొడాలి నాని, వల్లభనేని వంశీ వెళ్లిపోయారు. ఫలితాల తీరు చూస్తే ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్‌సీపీకి అత్యంత ఘోరమైన ఓటమి ఖాయమయింది. ఉదయమే కౌంటింగ్ సెంటర్లకు వచ్చిన అభ్యర్థులు మొదటి రెండు, మూడు రౌండ్ల తర్వాత పరిస్థితి చూసి వెళ్లిపోయారు. మామూలుగా చివరి వరకూ ఉండి ఫలితం చూసి.. డిక్లరేషన్ ఫాం తీసుకుని వెళ్లాలి. కానీ ఏ రౌండ్‌లోనూ కనీసం గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో..ఫలితం అర్థమై ఇంటిబాట పట్టారు. తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు కొడాలి నాని, వల్లభనేని వంశీ నాలుగు రౌండ్ల తర్వాత గెలిచే అవకాశం లేకపో వడంతో ఇంటిబాట పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. గత ఎన్నికల్లో వైసీపీ ఎంత భారీ విజయాన్ని సాధించిందో.. ఈసారి అంత కంటే ఎక్కువగా ఘోర పరాజయం పాయింది. ఎక్కడా కూడా గట్టిపోటీ ఇచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో అభ్యర్థులు డీలా పడిపోయారు. మూడు రౌండ్ల తర్వాత వరుసగా కౌంటింగ్ సెంటర్ల నుంచి వెళ్లిపోయారు. కౌంటింగ్ ఏజెంట్లు కూడా తర్వాత వెళ్లిపోవడంతో .. వైసీపీ తరపున ఓట్ల లెక్కింపును కూడా పర్యవేక్షించే వారు లేకపోయారు. ఎగ్జిట్ పోల్స్ వ్యతిరేకంగా వచ్చినా లోకల్ ఎగ్జిట్ పోల్స్.. బాగా వచ్చాయని పోటీ ఇచ్చే స్థాయిలో ఉంటామని వైసీపీ నేతలు అనుకున్నారు. అందుకే కాస్త గట్టిగా పోరాడి అయినా ఓట్లను తమకు అను కూలంగా చేసుకునేందుకు ప్రయత్నించాలని సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారు కౌంటింగ్ ఏజెంట్లకు సలహా ఇచ్చారు. అయితే మొదటి రౌండ్లలోనే ఫలితం తేలిపోవడంతో.. వైసీపీ నిరాశ నిస్పృహల్లోకి వెళ్లిపోయింది.

# కూటమిదే పీఠం..నారా ఫ్యామిలీలో జోష్









అమరావతి: ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమికే స్పష్టమైన ఆధిక్యం రావడంతో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్, బాలకృష్ణ సతీమణి వసుంధర, ఇతర కుటుంబ సభ్యులంతా కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ తన తల్లి భువనేశ్వరిని ప్రేమగా ముద్దాడారు. చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు విక్టరీ సింబల్ చూపిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల్లో తెదేపా 72 స్థానాల్లో విజయం సాధించింది.

# ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి..

**అమరావతి, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల్లో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం వెలువడ్డ ఫలితాల అనంతరం తాడేపల్లిలోని నివాసంలో సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అవ్వతాతలు, అక్కాచెల్లెమ్మలు, రైతన్నలు చూయించిన ఆప్యాయత, ప్రేమానురాగాలు ఫలితాల్లో ఏమయ్యాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు.చాలిచాలని పెన్షన్ ను పెంచి అవ్వ,తాతల ఇంటి వద్దకే వెళ్లి అందజేశాం. వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. అక్క చెల్లెలకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. జీరో వడ్డీ, ఆసరా, చేయూతను అందించాం, కోటి 5 లక్షల మంది అక్క చెల్లెళ్ల ప్రేమాభిమానులు ఏమయ్యాయో తెలియదని అన్నారు. పిల్లల చదువుల కోసం 12 లక్షల తల్లులు అకౌంట్లోకి డబ్బులు జమ చేశారు. 54 లక్షల మంది రైతన్నలకు పెట్టుబడి సహాయం ఇచ్చాం .వీరి ఆప్యాయతా ఏమైందో తెలియదని అన్నారు. కోట్లాది మందికి మంచి చేసినా ఎక్కడ పొరపాటు జరిగిందో ఊహించలేక పోతున్నామని జగన్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ప్రజల కోసం మేలు జరుగాలని తాపత్రయపడ్డాం. ఎప్పుడు చూడని విధంగా మార్పులు తీసుకువస్తూ పేదలకు అండగా పనిచేశాం. గొప్ప పనులు చేసినా తరువాత వారి అభిమానం, ఆప్యాయత ఏమైందో తెలియని వివరించారు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఓటమి నెపాన్ని ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తామని పేర్కొన్నారు. పేదలకు అండగా ఉంటాం . పేదల పక్షాన అసెంబ్లీ లో ప్రతిపక్షంగా గళం విప్పుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండడం తమకు కొత్తేమి కాదని, రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం. అంతకన్నా కష్టాలు ఇప్పుడు పెట్టినా కూడా సిద్ధంగా ఉన్నాం.

# ఘోర పరాజయంపై ఆత్మవిమర్శ చేసుకుంటాం

## వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి వెల్లడి

**నెల్లూరు, జూన్ 4 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఊహించని రీతిలో వైసీపీ ఘోర పరాజయం పాలైంది..! వైనాట్ 175 అన్న వైసీపీ ఇప్పుడు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యింది..! బహుశా ఇంత దారుణంగా అధికార పార్టీ ఓడిపోతుందని వైసీపీ కలలో కూడా ఊహించి ఉండదేమో.! ఈ ఓటమిని ఆ పార్టీ కార్యకర్తలు, వీరాభిమానులు.. వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం ఈ ఓటమిపై పార్టీ నేతలు స్పందించలేని పరిస్థితి నెలకొందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకూ కేవలం నలుగురంటే నలుగురు అభ్యర్థులు మాత్రమే గెలవడం గమనార్హం. ఇవన్నీ ఒక ఎత్తయితే కడప జిల్లాలో మూడు సీట్లకే వైసీపీ పరిమితం కావడం.. అందులోనూ జగన్ ఒక్కరు కావడమేంటి..? అని సొంత పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి. ఇక ఉభయ గోదావరి జిల్లాల్లో అయితే టీడీపీ క్లీన్ స్వీప్ చేసేసింది. అసలు వైసీపీ ఊసే లేకుండా పోయింది. వైసీపీ పరాజయంపై నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ నేత విజయసాయిరెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి బయటికి వచ్చాక మీడియాతో మాట్లాడారు. 'ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలు కూటమికి అనుకూలంగా తీర్పునివ్వడం జరిగింది. ప్రజాస్వామ్యలో ఎవరైనా ప్రజల తీర్పును శిరసావహించాల్సిందే విషయం అందరికీ తెలిసిందే.. అది రాజ్యాంగ బద్ధం కూడా. వైసీపీ ఎదుర్కొన్న ఈ ఓటమికి కారణాలేంటి..? అనే దానిపై సమీక్ష చేయాల్సి ఉంది.

# పవన్‌తో చంద్రబాబు భేటీ..

(మొదటిపేజీ తరువాయి)

పవన్ సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా భేటీ అయిన నేతలు.. ప్రభుత్వ ఏర్పాటు. సీఎం ప్రమాణస్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించినట్టు సమాచారం. ఎన్డీయే సమావేశానికి హాజరయ్యే అంశంపైనా ఇరువురు నేతలు సమాలోచనలు జరిపినట్టు తెలుస్తోంది.

**తనయుడిని చంద్రబాబుకి పరిచయం చేసిన పవన్**

జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్.. తన కుమారుడు అకీరాను చంద్రబాబుకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అకీరా చంద్రబాబు ఆశీర్వాదం తీసుకున్నారు.



# మూడోసారి అధికారం బిజెపిదే

**న్యూఢిల్లీ,జూన్ 4 :** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్ లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తు న్నాయి. ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్ భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్ భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమా జ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసా గుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధిం చారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూట మిలోని



ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భార తి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

# 5కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

**కక్షపూరిత ధోరణితో పాలన చేయబోం**
**ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేస్తాం**
**రైతులు, మహిళల సమస్యలకు పెద్దపీట**
**జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి**



**అమరావతి, జూన్ 4 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్‌లోని 5 కోట్ల మంది ప్రజలు చారిత్రత్మాక తీర్పును ఇచ్చారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ ఎన్నికల్లో పోటీ చేసినా 21 అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానంలో విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్, వైసీపీ శ్రేణులు తమకు శత్రువులుకారని తేల్చిచెప్పారు. కక్ష సాధింపు చర్యలకు ఇది సమయం కాదని 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బలమైన పునాది వేసే సమయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా జవాబుదారితనంతో పనిచేస్తామని వెల్లడిరచారు. ఇక ఏపీకి చీకటి రోజులు ముగిసాయని అన్నారు. కూటమి ఏపీ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. జనసేన 21 కి 21 సీట్లు గెలుస్తుందని అనుకోలేదు. భారతదేశంలో ఇంతవరకు జనసేనకు తప్పా ఏ పార్టీకి ఈ ఘనత దక్కలేదని సంతోషం వ్యక్తం చేవారు. వచ్చే ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నకు, ఆడబిడ్డలకు రక్షణగా ఉంటుందని వివరించారు. గెలుపు భయమేసినా అంతకంటే రెట్టింపుగా పనిచేసే బాధ్యత తమపై ఉందని అన్నారు. జనసేన ధర్మం కోసం నిలబడిరదని, ఎన్నికల్లో ధర్మమే మన కోసం నిలబడిరదని అన్నారు.




































Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com